RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ   సంపుటి : 13  సంచిక : 171  శుక్రవారం, అక్టోబర్ 24 2025,  పేజీలు - 8  వెల : 3/-




## స్థానిక ఎన్నికల్లో పోటీకి ఇద్దరు
# పిల్లల నిబంధన ఎత్తివేత

**హైదరాబాద్ :** తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. పంచాయతీ ఎన్ని కల్లో సర్పంచ్‌లుగా పోటీ చేసే అభ్యర్థులకు ఇద్దరు పిల్లల నిబం ధనను ఎత్తివేసింది. ఈ మేరకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధ్య క్షతన జరిగిన మంత్రివర్గ సమా వేశంలో. ఈ నిర్ణయానికి ఆమో దం లభించింది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3)ను తొలగించేందుకు ఆర్డినెన్స్ తేనున్నారు.పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌లుగా పోటీ చేసే వారికి తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం (సెప్టెం బర్ 23) సమావేశమైన మంత్రివర్గం. ఈ నిర్ణయానికి ఆమోదం తెలిపింది. పంచాయతీ రాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3)ను తొలగించేందుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆర్డినెన్స్ ద్వారా పంచాయతీరాజ్, పురపాలక చట్టాల సవరణ చేయనున్నట్లు సమాచారం. దీంతోపాటు ఎస్ఎల్‌బీసీ సొరంగం పునరుద్ధరణపై కూడా కేబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3)ని సవరించాలనే డిమాండ్ ఎప్పటినుంచో ఉంది. దీంతో ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్‌లో చేసిన చట్ట సవరణను.. తెలంగాణ పంచాయతీరాజ్ అధికారులు అధ్యయనం సవరించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పి ంచారు. ఆ దస్త్రంపై పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఇప్ప టికే సంతకం చేశారు.



తాజాగా మంత్రివర్గ సమావేశంలో సమర్పించడంత్తో సవరణకు ఆర్డినెన్స్ జారీ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

## జూబ్లీహిల్స్‌లో భారీ మెజార్టీ కోసం
# గట్టి ప్రయత్నం చేయాలి



**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో అనివార్యమైన ఉప ఎన్నికలో మాగంటి సునీత గోపీనాథ్ గెలు పును జూబ్లీహిల్స్ ప్రజలు ఇప్పటికే ఖాయం చేశారని, పార్టీ నేతలు ప్రజలవద్దకు వెళ్లి వారి తో మమేకమై కాంగ్రెస్ దుష్ట పాలన పట్ల మరి ంత అవగాహన కల్పించి భారీ మెజారిటీ కోసం గట్టి ప్రయత్నం చేయాల్సి ఉన్నదని పార్టీ నేత లకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పునరు ద్ఘాటి ంచారు.నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభు త్వ దోపిడీ పాలనతో ఇప్పటికే రాష్ట్రం గుల్ల గుల్ల అయ్యిందని, ఇక జూబ్లీహి ల్స్‌లో తన అభ్య ర్థిగా కాంగ్రెస్ పార్టీ ఓ రౌడీషీ టర్‌ను నిలబెట్టి హైదరాబాద్ ప్రజల విజ్ఞతకు కఠిన పరీక్ష పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. విజ్ఞులైన జూబ్లీ హిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన రౌడీ షీటర్ ఫ్యామిలీ నుంచి వచ్చిన అభ్యర్థిని చిత్తుగా ఓడించి, జూబ్లీహిల్స్ గౌర వాన్ని హైద రాబాద్లో శాంతి భద్రతలను కాపా డుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీ హిల్స్ నియోజ కవర్గ ఉప ఎన్నికల నేపథ్యం లో, బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న మాగంటి సునీత గోపీనాథ్ భారీ మెజారిటీతో గెలుపు లక్ష్యంగా, పార్టీ అధినేత కేసీఆర్ అధ్య క్షతన, ఎర్రవెల్లి నివాస ప్రాంగణంలో సన్నాహక సమావేశం జరిగింది.ఈ సమావేశంలో.. పోటీలో ఉన్న అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ సహా, ఉప ఎన్నిక కోఆర్డినేటర్లుగా ఉన్న, వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ సహా పార్టీ సీనియర్ నేతలు మంత్రులు ఎమ్మెల్యేలుహరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్,మాజీ ఎమ్మె ల్సీ మహమూద్ అలీ, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీని వాస్ గౌడ్, సబితా ఇంద్రారెడ్డి, జి జగదీశ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, చామ కూర మల్లారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, పాల్గొన్నారు.వీరితో పాట జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల, క్లస్టర్ల ఇంచార్జులు పాల్గొన్నారు. వారిలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ చైర్మన్లు, పార్టీ సీనియర్ నేతలు, ముఖ్య నేతలు, స్థానిక కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, తదితర పార్టీ కీలక నేతలు పాల్గొన్నారు.ఈ సమావేశం సందర్భంగా పార్టీ అభ్యర్థి గెలుపు దిశగా ఇప్పటికే ప్రజల్లో సానుకూల స్పందన వ్యక్తమవుతున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ఇప్పడిదాకా కొనసాగుతున్న ప్రచారం సంబంధిత అంశాల మీద అధినేత కు ఇంచార్జీలు రిపోర్ట్ చేశారు.పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ భారీ మెజారిటీతో గెలుపుకోసం అనుసరించాల్సిన వ్యూహాలు ఎత్తుగడలు, కార్యాచరణకు సంబంధించి, అధినేత కేసీఆర్ సమావేశంలో సమీక్షించి దిశా నిర్దేశం చేశారు.

## వందేళ్లైనా జంగల్ రాజ్యాన్ని బిహార్
# ప్రజలు మరిచిపోరు



**బిహార్:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఆ రాష్ట్ర చరిత్రలో కొత్త అధ్యాయాన్ని లిఖిస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. అందులో యువత ప్రముఖ పాత్ర పోషిస్తుందని అభిప్రాయపడ్డారు. విపక్షాలు చేసిన పాపాలను ఎంత దాచాలని చూసినా, జంగల్ రాజ్యాన్ని వందేళ్లైనా బిహార్ ప్రజలు మరిచిపోరని వెల్లడించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలను ఉద్దేశించి ఆడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన ప్రధాని, జంగిల్ రాజ్యంలో జరిగిన ఆకృత్యాలను యువతకు వృద్ధులు చెప్పాలని బీజేపీ శ్రేణులకు పిలు పునిచ్చారు. బిహార్‌లోని సోదరి సోదరమణుల కంటే బాగా ప్రజల ఓటు శక్తిని ఎవరు అర్థం చేసుకుంటారని వివరించారు. బిహార్‌లోని ప్రతి ఇం టికి వెళ్లి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చైతన్యపరచాలని యువతకు మోదీ విజ్ఞప్తి చేశారు. విపక్షాల కూటమి గట్‌బంధన్ కాదని, నేరస్థుల బంధన్ అని విమర్శించారు. విపక్ష కూటమిలో దిల్లీ, బిహార్‌లోని నేతలందరూ బెయిల్‌పై ఉన్నారని మోదీ దుయ్యబట్టారు."2014లో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వచ్చాక బిహార్?లో అభివృద్ధి పనుల్లో కొత్త ఉత్సాహం వచ్చింది. విద్యుత్ సరఫరా చాలా మెరుగుపడింది. సరిపడా విద్యుత్? ఉంటే పరిశ్రమలు, వ్యాపారం పెరిగి నిరుద్యోగులకు అవకాశాలు వస్తాయి. బిహార్?లోని ప్రతి రంగంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఆస్పత్రులు, పాఠశాలలు నిర్మిస్తున్నారు. కొత్త రైల్వే మార్గాలు అందుబాటులోకి వస్తున్నాయి. వీటన్నింటికి ప్రధాన కారణం బిహార్?లో సుస్థిర ప్రభుత్వం ఉండడం. స్థిరమైన ప్రభుత్వాలు ఉన్నప్పుడే అభివృద్ధి పుంజుకుంటుంది. బిహార్?లో టెక్నాలజీ, స్టార్టప్? హబ్?లో ఏర్పాటు చేయాల్సి ఉంది. బిహార్? యువత ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లడం తగ్గుతుంది. అయోధ్యలో రామమందిరం నిర్మించాం. శత్రువులపై ఆపరేషన్? సిందూర్? చేపట్టాం. నక్సలిజం అంతం దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. ఇదంతా మీరు వేసిన ఒక్క ఓటుతోనే సాధ్యం. ఆ ఓటుతోనే ఇవన్నీ చేయగలిగాం."

## హైదరాబాద్‌లో పలు
# ప్రాంతాల్లో వర్షం



**హైదరాబాద్ :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో మళ్లీ వర్షాలు మొదలయ్యాయి. ఉదయం నుంచి పలు ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై ఉంది. ఇక సాయ ంత్రానికి నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.ముషీరాబాద్, అశోక్ నగర్, గాంధీ నగర్, చిక్కడపల్లి, ఆర్టీసీ క్రాస్ రోడ్, భోలక్‌పూర్, కవాడిగూడ, దోమలగూడ, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ, ప్రగతి నగర్, దుండిగల్, గండి మైసమ్మ, మల్లంపేట, సూరారం,బాలానగర్, జూబ్లీహిల్స్, నిలిచిపోయింది. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనాలు నెమ్మదిగా కదులుతు న్నాయి. ఈ క్రమంలో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## గ్రూప్-1 నియామకాల్లో అక్రమాల
# పై విచారణ జరిపించాలి



**హైదరాబాద్, అక్టోబర్ 23:** తెలంగాణలో గ్రూప్ -1 నియామకాల్లో అక్రమాలపై విచారణ జరిపించాలని కోరుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత లేఖ రాశారు. ఈ అంశాన్ని సుమోటో స్వీకరించి చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రూపు-1 నియామకాల్లో రాష్ట్రపతి ఉత్తర్వులను ఉల్లంఘించారని పేర్కొన్నారు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌కు విరుద్ధంగా నియామకాలు చేపట్టినట్టు తనకు నిరుద్యోగులు ఫిర్యాదులు చేశారని పేర్కొన్నారు. నిరుద్యోగులు లేవనెత్తుతున్న అంశాలపై విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు.గ్రూప్-1 పరీక్షల్లో ప్రిలిమ్స్‌కు ఒక హాల్ టికెట్ నంబర్, మెయిన్స్‌కి మరొక హాల్ టికెట్ నంబర్ ఇవ్వడం వల్ల విద్యార్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని లేఖలో రాసుకొచ్చారు. గ్రూపు-1 పేపర్ల మూల్యాంకనంలో తమకు అన్యాయం జరిగిందని తెలుగు మీడియం అభ్యర్థులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. కాగా, హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో ఇటీవలే గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన 562 అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసిన సంగతి తెలిసిందే.

## ఏపీలో పరిశ్రమలపై సీఎం
# చంద్రబాబు ఫోకస్



**అమరావతి, అక్టోబరు23:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు( యూఏఈలో పర్యటిస్తున్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు యూఏఈ పర్యటనలో బిజీ బిజీగా ఉన్నారు. తన పర్యటనలో భాగంగా రెండో రోజు అబుదాబీలో ముఖ్యమంత్రి చంద్రబాబు వరుసగా పారిశ్రామిక వేత్తలతో సమావేశం అవుతున్నారు. అబుదాబీ చాంబర్ చైర్మన్ అహ్మ ద్ జాసిమ్ అల్ జాబీ, జీ 42 సీఈఓ మాన్సూర్ అల్ మాన్సూరీతో భేటీ అయ్యారు. ఈ సమా వేశాల్లో ఏపీకి కావాల్సిన పెట్టుబడులపై సీఎం చంద్రబాబు చర్చిస్తున్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ఏపీ పయనిస్తోందని ఉద్ఘాటి ంచారు సీఎం చంద్రబాబు.రాజధాని అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సేవలు జనవరి నుంచి అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేశారు. ఏపీ రాజధాని అమరావతి కొత్త అవకాశాలకు, ఇన్నోవేషన్‌కు కేంద్రంగా ఉంటుందని వివరించారు. విశాఖపట్నంలో నవంబర్ 14, 15వ తేదీల్లో జరిగే భాగస్వామ్య సదస్సుకు రావాలని ఈ సందర్భంగా వారిని సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో ఏపీలో త్వరలో పర్యటిస్తామని, పెట్టుబడులపై ఆలోచన చేస్తామని పారిశ్రామిక ప్రతినిధులు చెప్పారు. అలాగే.. అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధులతోనూ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. భారతదేశంలో తమ వ్యాపారాన్ని విస్తరించేందుకు ఆసక్తి చూపించారు ఏడీఎన్ఓసీ ప్రతినిధులు. ఆంధ్రప్రదేశ్‌లో ఇంధన రంగంలో ఉన్న పెట్టుబడి అవకాశాలను వివరించారు సీఎం.దక్షిణాసియాకు చేరువగా సుదీర్ఘ తీర ప్రాంతం కలిగిన వ్యూహాత్మక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు ముఖ్యమంత్రి. పెట్రో కెమికల్ కంపెనీలు కార్యకలాపాలు నిర్వహించేందుకు అవకాశం ఉందని వివరించారు సీఎం. అనంతరం అబుదాబీలోని పారిశ్రామిక వేత్తలతో నెట్‌వర్క్ లంచ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం పాల్గొన్నారు.

## మత్స్యకారులను క్షేమంగా
# తీసుకువస్తాం



**విజయనగరం, అక్టోబర్ 23:** బంగ్లా దేశ్ నేవీ సిబ్బందికి పట్టుబడిన ఎని మిది మంది జిల్లా మత్స్యకారుల ఘట నపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయు డు గురువారం ప్రకటన విడుదల చేశారు. బాధిత కుటుంబాలకు పూర్తి భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాకు చెందిన మత్స్యకారులను క్షేమంగా తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే విదేశాంగ శాఖ మంత్రితో సంప్రదింపులు జరిపామని పేర్కొన్నారు. బంగ్లాదేశ్ ఎంబసీతో నిరంతర సంప్రదింపులు, నిశిత పరిశీలన చేస్తున్నామని తెలిపారు. సముద్ర భద్రత, చట్టం, రక్షణ వ్యవహారాలు చూసే కోస్ట్ గార్డ్ వ్యవస్థతో ఈ సమస్యపై మాట్లాడామని రామ్మోహన్ నాయుడు లేఖలో వివరించారు.బంగ్లాదేశ్ కోస్టు గార్డుల చెరలో విజయనగరం జిల్లాకు చెందిన 8 మంది మత్స్యకారులు చిక్కుకున్నారు.చట్టం, రక్షణ వ్యవహారాలు చూసే కోస్ట్ గార్డ్ వ్యవస్థతో ఈ సమస్యపై మాట్లాడామని రామ్మోహన్ పూసపాటిరేగ మండలం తిప్పలవలస, భోగాపురం కొండ్రాజుపాలెం గ్రామాలకు చెందిన వీరు బ్రతుకుదెరువు కోసం వైజాగ్ కు వలస వెళ్లారు. సముద్రంలో చేపల వేట కొనసాగిస్తూ అక్కడే జీవనం సాగిస్తున్నారు. ఈ నెల 13న విశాఖ చేపలరేవు నుంచి మరబోటు పై సముద్రంలోకి వేటకు వెళ్లారు. ఈ నెల 14న అర్ధరాత్రి 2 గంటల సమయంలో వారు దారితప్పి బంగ్లాదేశ్ కోస్టు గార్డ్ పరిధిలోకి ప్రవేశించారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ముస్లింలకు శ్మశాన
# వాటిక స్థలం ఇచ్చే బాధ్యత నాది




**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ముస్లింలకు శ్మశాన వాటిక స్థలం ఇచ్చే బాధ్యత నాది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో సల్మాన్ ఖాన్ గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు అన్యాయం చేస్తోంది. మైనార్టీ మంత్రి లేని ఏకైక కాంగ్రెస్ కేబినెట్ రేవంత్ రెడ్డిదే. ఎమ్మెల్సీ, మంత్రి పదవి ఇవ్వకుండా అజారుద్దీన్‌ను బలి చేశారు. సీఎం, మంత్రి మధ్య గొడవలో ఐఏఎస్ అధికారి రిజ్వీని బలి చేశారు. ఒక ఐఏఎస్‌కే రక్షణ లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏంటి..? అని కేటీఆర్ ప్రశ్నించారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ముస్లింలకు శ్మశాన వాటిక స్థలం ఇచ్చే బాధ్యత నాది. ఈ ప్రభుత్వంతో కొట్లాడి ఇప్పిస్తా.. ఒకవేళ ఇవ్వకపోతే, రెండేళ్లలో కేసీఆర్ సీఎం అవుతారు, మొదటి వారంలోనే జీవో తీసుకొచ్చి స్థలం ఇస్తాం. ప్రభుత్వ స్థలం దొరకకపోతే, ప్రైవేట్ స్థలాన్ని కొని అయినా ఇస్తాం. కేసీఆర్ హయాంలో రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలలో ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీల శ్మశాన వాటిక కోసం 125 ఎకరాల భూమిని ఇచ్చాం అని కేటీఆర్ తెలిపారు.రేవంత్ రెడ్డి మిలిటరీకి చెందిన స్థలాన్ని ముస్లిం శ్మశాన వాటికకు ఇచ్చాడు. అది మిలటరీకి చెందిన స్థలమని తెలిసి, అది వాళు తెలిసి ముస్లిం ప్రజలను మాయ చేసేందుకు ప్రయత్నించాడు. 70 ఏళ్ల స్వతంత్ర దేశంలో పేద వారిగా ఉన్నారని రాహుల్ గాంధీ బీహార్‌లో చెప్తాడు. ఆ పేదరికానికి 60 ఏళ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ పార్టీ కారణం కాదా? అని కేటీఆర్ నిలదీశారు.

# రెండు లక్షల రూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి వరప్రదాయనిగా నిలుస్తోందని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ కాలనీకి చెందిన మేరీ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు ఈ మేరకు ప్రభుత్వం మంజూరు చేసిన రెండు లక్షల రూపాయల ఎల్ఓసిని గురువారం క్యాంపు కార్యాలయంలో మేరీ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా అందజేశారు.

# బొల్లారం కి ఆదనంగా బస్ లు నడపండి

**- ఆదనంగా బస్సు సర్వీసులు నడపాలని విద్యార్థులు స్థానికుల ఆందోళన నిర్వహించారు**

**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:**. సంగారెడ్డి జిల్లా ఐడిఏ బొల్లారం పారిశ్రామికవాడ నుంచి ఉదయం సమయంలో అదనంగా బస్సు సర్వీసులు నడపాలని విద్యార్థులతో కలిసి స్థానికుల ఆందోళన నిర్వహించారు. ఉదయం సమయంలో కేవలం మూడు బస్సులు మాత్రమే రావటడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుందని వాపోయారు. విద్యార్థులు, వ్యాపారులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారని తెలిపారు. ఆర్టీసీ అధికారులు రద్దీని దృష్టిలో ఉంచుకుని ఉదయం సమయంలో నడిచే బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. అకస్మాత్తుగా ధర్నాకు దిగడంతో





పోలీసులు సమస్య పరిష్కారం కోసం ఆర్టీసీ అధికారులతో మాట్లాడి ఆందోళన విరమింపజేశారు.

# ఆరోగ్యం, సామరస్యాలలో ఆహారం కీలకం

**- గీతంలో ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవం**







**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** పలు ఆహ్లాదకర పోటీలలో పాల్గొన్న విద్యార్థులుఆరోగ్యం, స్థిరత్వం, ప్రపంచ సామరస్యాన్ని ప్రోత్సహించడంలో ఆహారం యొక్క కీలక పాత్ర గురించి అవగాహన పెంచే లక్ష్యంతో హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం ప్రపంచ ఆహార దినోత్సవం–2025ను ఘనంగా నిర్వహించారు. ప్రజలు, భూగోళాన్ని ఏకం చేసే ఆహారం యొక్క శక్తి ఇతివృత్తంగా ఈ కార్యక్రమాన్ని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని లైఫ్ సైన్సెస్ విభాగం ఏర్పాటు చేసింది. ఈ వేడుకల ప్రారంభోత్సవంలో గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోతాహర్ రెజా, లైఫ్ సైన్సెస్ విభాగం అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలు, పోటీలలో విద్యార్థులు చురుకుగా పాల్గొని, విలువైన అనుభవాన్ని పొందాలని వారు విద్యార్థులను ప్రోత్సహించారు.జ్ఞానాన్ని పంచుకోవడం, సృజనాత్మకత, ఉత్సాహంగా సాగిన ఈ వేడుకలను, సమాచారం, వినోదంతో నిండిన కార్యకలాపాల మేలు కలయికగా రూపొందించారు. ఈ సందర్భంగా పోస్టర్ ప్రెజెంటేషన్, ఆహార కల్తీని గుర్తించే ప్రదర్శన, ఆహార శుద్ధి నమూనాలు, పోషకాహారంపై అవగాహన, వ్యర్థాల నుంచి వినియోగంలోకి, ఆహారం–నిజాలు, అపోహలు వంటి చైతన్యపరచే కార్యక్రమాలలో పాల్గొన్న వారికి ఆహార భద్రత, పోషకాహారం, స్థిరత్వంపై ఆచరణాత్మక, లోతైన అవగాహనను కల్పించాయి.వీటికి అదనంగా ఫుడోగ్రఫీ, గ్రాబ్ ఇట్, సెన్సరీ క్వెస్ట్, పుష్–అప్ పోటీ, హెడ్స్ అప్, క్రాస్ వర్డ్స్ వంటి సరదా కార్యక్రమాలు ఈ వేడుకలలో ఉత్సాహాన్ని పెంచడంతో పాటు శక్తివంతమైన స్ఫూర్తినిచ్చాయి. ఆయా పోటీల విజేతలకు ఉత్తేజకరమైన బహుమతులతో పాటు ఇందులో పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు.లైఫ్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ నిహారిక ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. పలువురు విద్యార్థులు, అధ్యాపకులు ఈ కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనలో యువత పాత్ర కీలకం : ఎస్ఐ సుభాష్ గౌడ్





**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** డ్రగ్స్ నిర్మూలన లో యువత పాత్ర ఎంతో కీలకం అని మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్ అన్నారు. పోలీసు అమరవీరుల స్మరణ వారోత్సవాలలో భాగంగా ఎస్ఐ ఆధ్వర్యంలో కాల్లకల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ నిర్మూలన పై విద్యార్థుల కు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు విద్యార్థులకు డ్రగ్స్ వాడకానికి దూరంగా ఉండాలని, సమాజంలో సానుకూల మార్పు కోసం యువత ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో డ్రగ్ దుర్వినియోగం పట్ల అవగాహన పెంపొందించడం, సమాజంలో మత్తు రహిత వాతావరణం సృష్టించడం లక్ష్యంగా పెటుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణా ను అరికట్టాలి - పి ప్రావీణ్య,జిల్లా కలెక్టర్

**- అక్రమ రవాణా, నిల్వలపై నమోదు చేసిన 6-ఏ కేసుల పురోగతి పై కలెక్టర్ సమీక్ష**



**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:**విజిలెన్స్ బలోపేతం, ఆధారాలు సేకరణపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా, నిల్వలపై పౌర సరఫరాల శాఖ నమోదు చేసిన 6–ఏ కేసుల పురోగతి పై పౌర సరఫరాల శాఖ, వాణిజ్య పన్నుల శాఖ, పోలీస్ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారుఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జిల్లా పౌరసరఫరాల అధికారి (డీసీఎస్ఓ), డీఎం సివిల్ సప్లై, పోలీసు అధికారులు, ఏసీటీఓ, సాంకేతిక సహాయకులు, డిప్యూటీ తహసీల్దార్ (ఎన్ఫోర్స్‌మెంట్) పాల్గొన్నారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. కేసుల పరిశీలనలో వేగం తీసుకురావాలని, రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న వారిపై పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు సూచనలు చేసారు.బియ్యం అక్రమ రవాణా వాహనాలను పట్టుకున్నప్పుడు పోలీసు, రెవెన్యూ అధికా రులు తప్పనిసరిగా వీడియో, ఫోటో ఆధారాలను సేకరించి, 6–ఏ నివేదికకు జతపరిచి సమర్పించాలన్నారు సాంకేతిక సహాయకులు నమూనాలను వాహనం నంబరు, స్వాధీనం తేదీతో ప్రత్యేక బ్యాగులో భద్రపరచాలి. విశ్లేషణ ప్రక్రియను ఫోటో ,వీడియో కవరేజ్ చేయాలన్నారు, వాటిని నివేదికతో సమర్పించాలి.బియ్యం రవాణాకు సంబంధించిన బిల్లులను ఏసీటీఓ అధికారులు ఒక రోజులో గా పరిశీలించి, వాహన రాకపోకల మూలాన్ని నిర్ధారించాలని పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న అక్రమ రవాణా బియ్యంను ప్రతి 15 రోజులకు ఒకసారి పత్రికలలో ప్రకటన ఇచ్చి, బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని సూచించారు. కోర్టులలో ప్రభుత్వ ప్రయో జనాలను రక్షించేందుకు, డీసీఎస్ఓ ప్రభుత్వ న్యాయవాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ల తో సమావేశమై సమన్వయంతో ముందుకు సాగాలి. ప్రభుత్వ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉత్తర్వులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలి.జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా మరియు నిల్వలపై కఠిన చర్యలు కొనసాగుతాయని, అందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్( రెవిన్యూ ) మాధురి , డి ఎం సివిల్ సప్లై అంబదాస్ రాజేశ్వర్, కమర్షియల్ టాక్స్ అధికారులు పోలీస్ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# చేవెళ్ల నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బండమీద వెంకటయ్యను గృహనిర్బంధం చేసిన మోకిల పోలీసులు



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనలు భాగంగా జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య రాజ్ భవన్ ముట్టడికి గురువారం పిలుపు పిలుపునివ్వడంతో చేవెళ్ల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటయ్యను గురువారం శంకర్ పల్లి మండలంలోని మోకిలలో ఆయన స్వగృహంలో హౌస్ అరెస్ట్ చేశారు. ఉద్యమ నాయకులు బండి మీద వెంకటయ్య తన స్వగృహం నుండి అనుచరులతో కలిసి రాజ్ భవన్ ముట్టడికి బయలుదేరుతున్న సమయంలో మోకిలా పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటయ్య మాట్లాడుతూ పోలీసుల జులుం నశించాలని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ సాధించాలన్న ఆర్. కృష్ణయ్య నాయకత్వం వర్ధిల్లాలని పిలుపునిచ్చారు.

# అక్టోబర్ 30 వ తేదీ నుండి నవంబర్ 3వ తేదీ వరకు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు

**- చాకలి మల్లయ్య 1 లక్ష 151 రూపాయలు, గుత్తి మహేష్ 51,111 రూ, మన్నే రమేష్ 51,116 వేల రూపాయలు విరాళం**








**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండలం కొండకల్ గ్రామంలో భక్తి భావం ఉట్టిపడేలా గ్రామ దేవతల నూతన ఆలయాల నిర్మాణం వేగంగా కొనసాగుతోంది. ఈ నిర్మాణ కార్యక్రమానికి గ్రామంలోని దాతలు తమ వంతు సహకారాన్ని అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ క్రమంలో కొండకల్ గ్రామానికి చెందిన చాకలి మల్లయ్య రూ. 1,00,151/– రూపాయలు, గుత్తి మహేష్ రూ. 51,111/– రూపాయలు, మన్నే రమేష్ రూ. 51,116/– రూపాయలు, జన్వాడ గ్రామానికి చెందిన గౌడి చర్ల వెంకటేష్ రూ. 50,000/– రూపాయలను నూతన మల్లన్న, బీరప్ప, కొండపోచమ్మ ఆలయాల నిర్మాణం కొరకు విరాళంగా అందించారు. ఈ విరాళాలను కురుమ సంఘ సభ్యుల సమక్షంలో అందజేశారు. దాతలు మాట్లాడుతూ గ్రామ దేవతల ఆలయాల నిర్మాణంలో భాగస్వామ్యం కావడం మా పూర్వీకుల పుణ్యఫలంగా భావిస్తున్నాము. గ్రామ సమగ్ర అభివృద్ధికి ఆధ్యాత్మిక శక్తి కూడా అవసరం. ఈ ఆలయాలు గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయి అని అన్నారు. గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు, యువత సంఘ నాయకులు దాతల ఈ సేవాభావాన్ని కొనియాడుతూ, ఈ విధంగా ముందుకు వస్తున్న దాతల సహకారంతో కొండకల్ గ్రామ దేవాలయాల నిర్మాణం భవ్యంగా పూర్తవుతుంది” అని తెలిపారు. వారు మరిన్ని దాతలు కూడా ఈ పవిత్ర కర్తవ్యానికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళా సంఘాల ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అక్టోబర్ 30 వ తేదీ నుండి నవంబర్ 3వ తేదీ వరకు ప్రతిష్టాపన కార్యక్రమాలు జరుగుతాయని కురుమ సంఘ సభ్యులు తెలిపారు.

# రాజకీయ పార్టీ ఏర్పాటుపై కవిత కీలక వ్యాఖ్యలు

**యాదగిరిగుట్ట, అక్టోబరు23:** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహా స్వామి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గురు వారం) దర్శించుకున్నారు. కవితకి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో ఆలయంలో కవిత ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మీడియాతో కవిత మాట్లాడారు. రాజకీయ పార్టీ ఏర్పాటుపై ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలు కోరుకుంటే తప్పకుండా తాను రాజకీయ పార్టీ పెడతానని స్పష్టం చేశారు. పార్టీ పెడితే తనకు కాదని.. ప్రజలకు మేలు జరగాలని ఉద్ఘాటించారు కవిత.తెలంగాణ జాగృతి సివిల్ సొసైటీ సంస్థ అయినప్పటికీ అవసరమైతే రాజకీయాల గురించి తాను పుష్కలంగా మాట్లాడతానని చెప్పుకొచ్చారు. రాజకీయాల గురించి తెలంగాణ జాగృతి తరఫున మాట్లాడాలంటే రాజకీయ పార్టీగానే ఉండాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. పార్టీ రావాలని ప్రజలు కోరుకుంటే తప్పకుండా వస్తానని... అందులో ఇబ్బందేమీ లేదని పేర్కొన్నారు. ఏపీలో మూడు, తమిళనాడులో రెండు ప్రాంతీయ పార్టీలు ఉన్నాయని తెలిపారు. కేరళలో గల్లీకి ఒక పార్టీ ఉందని గుర్తుచేశారు. పార్టీలు ఉండటం పెద్ద విషయం కాదని ఆయా పార్టీలతో ప్రజలకు మేలు జరగాలని సూచించారు కవిత.తాను చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజాభిప్రాయం తెలుసుకోవటానికే 'జనం బాట' కార్యక్రమం నిర్వహిస్తున్నానని తెలి పారు. ఎల్లుండి నుంచి 4నెలల పాటు 'జనం బాట' కార్య



క్రమం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాలను కలిసి వారి సమస్యలు తెలుసుకుంటానని వెల్లడించారు. 'జనం బాట' కార్యక్రమానికి లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సుల కోసమే తాను ఇక్కడకి వచ్చానని చెప్పుకొచ్చారు. మొన్న తిరుపతి, ఇప్పుడు యాదాద్రి దేవాలయాలను దర్శించుకున్నానని తెలిపారు. ప్రజా సమస్యలను అర్థం చేసుకునే శక్తి దేవుడు తనకు ఇవ్వాలనే దైవ దర్శనం చేసుకుంటున్నానని వివరించారు కవితఈ నెల 25వ తేదీన తమ సొంతూరు నిజామాబాద్ నుంచి 'జనం బాట' కార్యక్రమం ప్రారంభిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమం 33జిల్లాల్లో 4నెలలు పాటు జరుగుతుందని వివరించారు. తాను ప్రతి జిల్లాలో రెండు రోజుల పాటు ఉంటానని.. అక్కడి సమస్యలు తెలుసుకుంటానని చెప్పుకొచ్చారు. మేధావులు, విద్యావంతులు, రైతులు, యువత, మహిళలు ఇలా అన్ని వర్గాలను కలుస్తానని వెల్లడించారు. ప్రజాసమస్యలను ఏవిధంగా పరిష్కారం చేయాలనే విషయంపై దృష్టి పెడతానని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మాజీ సీఎం కేసీఆర్ యాదాద్రిని చక్కగా పునర్నిర్మించారని ఉద్ఘాటించారు కవిత.యాదాద్రి గుడి ప్రాశస్త్యాన్ని కాపాడే విధంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని సూచించారు. తాను ఇవాళ యాదాద్రి ఆలయానికి వస్తుంటే విచిత్రమైన హోర్డింగ్‌లను చూశానని. అలాకాకుండా తిరుమలలో మాదిరిగా స్వామి వారి హోర్డింగ్‌లు, చిత్రపటలే ఇక్కడ ఉండేలా చూడాలని కోరారు. మళ్లీ యాదాద్రికి తాను వస్తానని... అప్పుడు ఇక్కడున్న అన్ని సమస్యలపై వివరంగా మాట్లాడతానని చెప్పుకొచ్చారు. తెలంగాణ జాగృతి ఎన్జీవోగా ఆవిర్భవించి 19ఏళ్లుగా కొనసాగుతోందని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా రాజకీయాలు, సమీకరణాల గురించి తాను మాట్లాడానని పేర్కొన్నారు కవిత.

# మంత్రి జూపల్లి వర్సెస్ ఐఏఎస్ అధికారి స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన రిజ్వీ

**హైదరాబాద్అక్టోబర్ 23:** రాష్ట్రంలో ఎక్సైజ్ హోలోగ్రామ్ టెండర్ల వ్యవహారంలో చోటు చేసుకున్న పరిణామాలు ఓ సీనియర్ ఐఏఎస్? అధికారి స్వచ్ఛ ంద పదవీ విరమణకు దారి తీశాయి. ఏడాదికి పైగా ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖ కార్య దర్శి రిజ్వీ మధ్య ఈ హోలోగ్రామ్ టెండర్ల వ్యవహారం నలుగ ుతూ వస్తోంది. తన ఆదేశాలు అమలు చేయని రిజ్వీపై చర్యలు తీసుకోవాలంటూ ఈ నెల 22వ తేదీన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు మంత్రి జూపల్లి నాలుగు పేజీలతో ఫిర్యాదు లేఖను రాశారు.హోలో గ్రామ్ టెండర్ల ఒప్పందం : మద్యం సీసాల కదలికను తెలుసుకోవడానికి హోలోగ్రామ్ లేబుల్స్‌ను వాడతారు. ఇవి మద్యం బాటిళ్లను ట్రాకింగ్ చేయడమే కాకుండా నకిలీ మద్యం విక్రయాలను అడ్డుకునేం దుకు, పన్నుల రాబడిని పెంచేందుకు దోహదం చేస్తాయి. 2013 ఆగస్టు 21న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హయాంలో ఈ హోలో గ్రామ్ టెండర్ల ఒప్పందం కుదిరింది.ఈ ఒప్పందం 2014 జులై 1వ తేదీ నుంచి అమలులోకి వచ్చింది. 2019 జూన్ 30న ముగిసింది. 2019 జులై 1వ తేదీ నుంచి నూతన ఒప్పందం అమలులోకి రావాల్సి ఉంది. కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైనా అప్పటి నుంచి ఎప్పటికప్పుడు ఆబ్కారీ శాఖ పాత ఒప్పందాన్నే పొడిగించుకుంటూ వస్తోంది. 2022 అక్టోబర్ 15వ తేదీన ఇచ్చిన జీవో ప్రకారం కొత్తగా హోలోగ్రామ్ టెండర్లు ఖరారు చేయాల్సిందిగా ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గత ఏడాది ఆగస్టు 13వ తేదీన ఎక్సైజ్ కార్యదర్శి రిజ్వీని ఆదేశించారు.నిపుణుల కమిటీ ఏర్పాటు : తర్వాత గత ఏడాది సెప్టెంబర్ 24న ఈ టెండర్లు ఖరారు చేసేందుకు నిపుణుల కమిటీని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత అదే నెల 27వ తేదీన ఆ కమిటీని రద్దు చేశారు. ఎలాంటి మార్పులు చేర్పులు లేకుండానే తిరిగి అక్టోబర్ 17న నిపుణుల కమిటీని ఏర్పాటు చేశారు.





డిసెంబర్ 9న మంత్రిని కాదని, ఇందుకు సంబంధించిన దస్త్రాలను ముఖ్యమంత్రికి పంపారని జూపల్లి ఇచ్చిన నాలుగు పేజీల ఫిర్యాదులో పేర్కొన్నారు.ఏమేం జరిగిందో తేదీలతో సహా ఫిర్యాదు : ఇది ఆ శాఖ మంత్రి ఆదేశాలను ఉల్లంఘించడమేనని ఆయన ఆరోపించారు. ఇప్పటికే నిర్ణయం తీసుకున్నందున ముందుకు వెళ్లాలని డిసెంబర్ 14వ తేదీన రిజ్వీని ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. ఈ హోలోగ్రామ్ టెండర్ల విషయంలో ఎప్పటికప్పుడు కాలయాపన చేసుకుంటూ వస్తున్నారని మంత్రి తేదీలతో సహా ఏమేమి జరిగిందో సవివరంగా ఫిర్యాదులో రాసుకొచ్చారు.ఈ ఏడాది ఏప్రిల్ 30వ సరఫరా చేసేందుకు టెండర్లు వేశాయి. నిపుణుల కమిటీ ద్వారా ఈ టెండర్లు కొనసాగకపోవడంతో అనేక అనుమానాలకు దారి తీసినట్లు మంత్రి వెల్లడించారు. టెండర్ ప్రాసెస్‌ను ముందుకు తీసుకెళ్లక పోగా, పాత టెండర్‌దారిలోనే ఈ హోలోగ్రామ్‌లను సరఫరా చేసేందుకు అనుమతి ఇచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.రిజ్వీ అఖిల భారత సేవల నియమావళి ప్రకారం : టెండర్ల విషయాల్లో కానీ, ఆర్థిక అంశాల్లో కానీ నియమాలను కచ్చితంగా పాటించేలా చూడటం ప్రభుత్వ విధానమని, తగిన అధికారం లేకుండా ఏ కాంట్రాక్టర్‌ను కొనసాగించడానికి వీలు ఉండదని మంత్రి స్పష్టం చేశారు. శాఖ మంత్రిగా తన ఆదేశాలను పాటించకపోవడం దుష్ప్రవర్తన కిందకు వస్తుందని మంత్రి పేర్కొన్నారు. ప్రధానంగా రిజ్వీ అఖిల భారత సేవల నియమావళి ప్రకారం, ప్రజా ప్రయోజనాల కోసం నిర్ణయాలు తీసుకోవడంలో విఫలమైనట్లు పేర్కొన్నారు.తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు : పౌర సేవకుడిగా పదవిని దుర్వినియోగం చేశారని, నియమ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించారన్నారు. చట్టబద్ధమైన ఆదేశాలను అమలు చేయడంలో వైఫల్యం చెందారని, అంకిత భావంతో విధులను నిర్వర్తించడంలో వైఫల్యం చెందారని ఫిర్యాదులో రాసుకొచ్చారు. జవాబుదారీతనం లేకుండా వ్యవహరించారని, విధుల పట్ల అంకిత భావం లేదని ఆ అధికారి వైఫల్యాలపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు మంత్రి ఫిర్యాదు చేశారు.ఐఏఎస్? అధికారి స్వచ్ఛంద పదవీ విరమణ : ఇదిలా ఉండగానే, రిజ్వీ స్వచ్ఛంద పదవీ విరమణకు దరఖాస్తు చేసుకోవడంతో ఆయన స్థానంలో వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్‌గా కొనసాగుతున్న రఘునందన్ రావుకు అదనపు బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. మంత్రి ఆదేశాలను లెక్క చేయకపోవడంతో ఇద్దరి మధ్య తలెత్తిన పాలనాపరమైన వివాదం ముదిరి ఏకంగా ఓ సీనియర్ ఐఏఎస్? అధికారి స్వచ్ఛంద పదవీ విరమణ చేసేందుకు దారితీయడం గమనార్హం.

# జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలుపును ఏ శక్తి ఆపలేదు

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపును ఏ శక్తి ఆపలేదని హైదరాబాద్ యూత్ కరేజ్(హెచ్‌వైసీ) వ్యవస్థాపకుడు సల్మాన్ ఖాన్ తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో సల్మాన్ ఖాన్ గులాబీ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా సల్మాన్ ఖాన్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో నా నామినేషన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరితంగా అడ్డుకుంది. నన్ను పోటీకి దూరంగా ఉంచేందుకు కాంగ్రెస్ నేతలు ఎన్నో ప్రయత్నాలు చేశారు. నిన్నట్నుంచి నన్ను కొనేందుకు పెద్ద పెద్ద కాంగ్రెస్ నాయకులు విశ్వ ప్రయత్నం చేశారు. కాంగ్రెస్‌లో చేరితే ఏమీ కావాలంటే అది చేసి పెడతామని ఆశ చూపారు. అమ్ముడు పోయే వాణ్ని కాదని కాంగ్రెస్ నేతలకు స్పష్టం చేసి కేటీఆర్‌ను కలిశాను. తెలంగాణ కొసం పోరాడిన యోధుల పార్టీలోనే చేరాలని నా అభిమానులు సూచించారు అని సల్మాన్ ఖాన్ తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు స్మశాన వాటిక కూడా కేటాయించలేదు .ఇక ఏమిస్తుంది..? ముస్లింల ఓట్లు దండుకుని వారిని ధోఖా చేసిన పార్టీ కాంగ్రెస్. కాంగ్రెస్ పార్టీలో ముస్లిం నాయకులను కుట్ర పూరితంగా ఎదగనివ్వడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఒక్కరైనా ముస్లిం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లేరు. కేబినెట్‌లో ముస్లింలకు స్థానం



కల్పించలేదు. సెక్యులర్ విలువలను రేవంత్ రెడ్డి మంట గలుపుతున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ముస్లింలకు శ్మశాన వాటిక స్థలం ఇచ్చే బాధ్యత నాది. ఈ ప్రభుత్వంతో కొట్లాడి ఇప్పిస్తా.. ఒకవేళ ఇవ్వకపోతే, రెండేళ్లలో కేసీఆర్ సీఎం అవుతారు, మొదటి వారంలోనే జీవో తీసుకొచ్చి స్థలం ఇస్తాం. ప్రభుత్వ స్థలం దొరకకపోతే, ప్రైవేట్ స్థలాన్ని కొని అయినా ఇస్తాం. కేసీఆర్ హయాంలో రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలలో ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీల శ్మశాన వాటిక కోసం 125 ఎకరాల భూమిని ఇచ్చాం అని కేటీఆర్ తెలిపారు.రేవంత్ రెడ్డి మిలిటరీకి చెందిన స్థలాన్ని ముస్లిం శ్మశాన వాటికకు ఇచ్చాడు. గంగా జమునా తెహజీబ్‌ను కాపాడిన నాయకులు కేసీఆర్, కేటీఆర్ అని సల్మాన్ ఖాన్ పేర్కొన్నారు.బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలవడం ఖాయమైపోయింది. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే. తెలంగాణ అంతటా గులాబీ జెండా ఎగిరేలా మా హెచ్‌వైసీ సంస్థ కృషి చేస్తుంది. నేను ఎన్నో పోరాటాలు చేసి ఈ స్థాయికి వచ్చా. మా వాళ్ళే కొందరు నన్ను ఎదగకుండా ఎన్నో అవాంతరాలు సృష్టించారు. కష్టకాలంలో బీఆర్ఎస్ నన్ను అక్కున చేర్చుకుంది. గతంలో కేసీఆర్, కేటీఆర్‌లను భాధ పెట్టే విధంగా మాట్లాడినందుకు క్షమాపణ చెబుతున్నా. జూబ్లీహిల్స్‌లో ప్రతి ఇంట్లో బీఆర్ఎస్ గెలవాలని కోరుకుంటున్నారు. కేటీఆర్ నాయకత్వంలో పని చేసే రావడం సంతోషంగా ఉంది అని సల్మాన్ ఖాన్ స్పష్టం చేశారు

# మూసీ వంతెనలకు మోక్షం ఎప్పుడో

**హైదరాబాద్ :** మూసీ నది దిగువకు వెళ్లే కొద్దీ వంతెనల పరిస్థితి మరింత ప్రమాదంలో పడుతోంది. వరద ఉద్ధృతి ఒక కారణమైతే వాటిపై పర్యవేక్షణ కొరవడటం మరో కారణం. ఇందుకు ఉదాహరణగా నిలుస్తున్నాయి చాదర్‌ఘాట్, మూసారాంబాగ్ వంతెనలు. నిత్యం లక్షలాది వాహనాల రాకపోకలు ఈ వంతెనలపై సాగుతుం టాయి. ఇటీవల వరదలకు చాదర్‌ఘాట్ చిన్న వంతెన దెబ్బతిన గా మూసారాంబాగ్ వంతెన పూర్తిగా మూసివేసే పరిస్థితి తలెత్తిం ది. ఇప్పుడు ఏకంగా మూసారాంబాగ్ పాత వంతెనను కూల్చివే స్తున్నారు. మరీ ఎందుకిలా వంతెనలను కాపాడుకునే ప్రయత్నం, కొత్త వంతెనల నిర్మాణాలకు మార్గమే లేద మూసీ నదిలో వరద ప్రవాహం పెరిగినప్పుడల్లా వాహనదారులు ఇబ్బందులు పడాల్సిందేనాకొట్టుకుపోయిన గ్రిల్స్ : మూసీనది వంతెనల్లో చాదర్‌ఘాట్ వద్ద ఉన్నవి చాలా కీలకం. శతాబ్దాల క్రితం నిర్మించిన ఈ బ్రిడ్జిలపై వాహనాల రాకపోకలు నిరంతరం కొనసాగుతుంటాయి. ఇటీవల



వచ్చిన వరదలను తట్టుకొని పాత వంతెన నిలబడగా దాని పక్కనే ఉన్న లో లెవెల్ వంతెన మాత్రం ఊగిసలాడింది. వరద ఉద్ధృతికి వంతెన గ్రిల్స్ కొట్టుకు పోయాయి. అక్కడ కొత్త వంతెన నిర్మించాలని ఏళ్లుగా ప్రతిపాద నలు సిద్ధం చేస్తున్న కార్యాచరణకు నోచుకోవడం లేదు.వరదలకు బలహీనంగా మూసీ వంతెనలు అర్థాంతరంగా ఆగిపోయిన వంతెన నిర్మాణం : హైదరాబాద్ నగరం మధ్యన 55 కిలోమీటర్ల పొడవున ప్రవహించే మూసీపై శతాబ్దాల కిందట నిర్మించిన వంతెనల పరిస్థితి ఇది. అవి ప్రస్తుత అవసరాలకు సరిపోవట్లేదు. కొన్ని ప్రమాదకరంగా మారాయి. ఈ నేపథ్యంలో పురపాలక శాఖ మూసీపై 545 కోట్ల రూపాయలతో 15 చోట్ల వంతెనలు నిర్మించాలని జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, హెచ్ఆం డీసీఎల్, కులీకుతుబ్ షాహీ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలను రెండేళ్ల కిందట ఆదేశించింది. 2023లో హెచ్ఆర్‌డీసీఎల్ 2 వంతెనలకు టెండర్లు పిలిచింది. ఇతర సంస్థలు సైతం టెండర్లు పిలవడానికి సిద్ధమయ్యాయి. జీహెచ్?ఎంసీ ఆధ్వర్యంలో 7, జీహెచ్?ఎంసీ ఆధ్వర్యంలో 4, హెచ్ఆర్‌డీసీఎల్ 3 ప్రాంతాల్లో, కుస్పాడ్ ఒకటి చొప్పున వంతెన నిర్మించాల్సి ఉండగా అవన్నీ అర్థాంతరంగా ఆగిపోయాయి. నిత్యం ట్రాఫిక్ సమస్య :

# బీజేపీ పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర డీజీపీ కార్యాలయం ముట్టడి

- పాల్గొన్నా దమ్మాయిగూడ నరేష్ పటేల్.రంగుల శంకర్ జవహర్ నాగర్











**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్**

మేడ్చల్ జిల్లా కీసర మండలం హైదరాబాద్ పోచారం వద్ద గోరక్షకుడు ప్రశాంత్ సింగ్ సోను పై ఎంఐఎం గూండాలు జరిపిన కాల్పుల ఘటనను తెలంగాణ బీజేపీ పార్టీ తీవ్రంగా ఖండిస్తూతెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్. రాంచందర్ పిలుపు తో లక్డీకాపూల్‌లోని డీజీపీ కార్యాలయం వద్ద ధర్నాలో మేడ్చల్, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ తోపాటు దమ్మాయిగూడ మున్సిపాలిటీ బీజేపీ పార్టీ అధ్యక్షుడు నరేష్ పటేల్, జవహర్నగర్ బీజేపీ నాయకులు రంగుల శంకర్ మరియు నాయకత్వం పాల్గొన్నా వీరిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఎంపి ఈటేల రాజేందర్ మాట్లాడుతూ గోరక్షకులు ప్రశాంత్ సింగ్ పై కాల్పులు జరిపిన దోషులను కఠినంగా శిక్షించాలని, ఈటెల రాజేందర్ అన్నారు.గోరరక్షణ, హిందూ ధర్మా రక్షణకు కాంగ్రెస్ పార్టీ విఘాతం కలిగిస్తుంది. మరియు పాలనా, శాంతి భద్రత కల్పనలో కాంగ్రెస్ పార్టీ గోరంగా విఫలమైంది అని బీజేపీ నాయకులు నినాదించారు. బీజేపీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసినాంపల్లి పోలీస్ స్టేషన్ తరలించారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చక హిందూ దేవాలయాల పైన, దేవుళ్లపైన,గోరక్షకుల పైన గోహంతకుల ఆగడాలు ఎక్కువైపోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా ఎంఐఎం రజాకార్ల అజెండాను అమలు చేస్తుంది.గోరక్షకులు ప్రశాంత్ సింగ్ పై కాల్పుల జరిపినా వారిని వెంటనే మరణశిక్ష అమలుచేయాలని జవహర నాగర్ బీజేపీ నేత రంగుల శంకర్ డిమాండ్ చేశారు.

# మహాత్మా జ్యోతి బాపులే రెసిడెన్షియల్ స్కూల్ నూ సందర్శించినా ఐఎఎస్ మను చౌదరి





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ తెలంగాణ బీసీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న మహాత్మా జ్యోతిబా ఫూలే బీసీ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్, వెస్ట్‌సైడ్ భోగారంను మిక్కిలినేని మనూ చౌదరి, ఐ.ఏ.ఎస్. సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థినులతో మమేకమై వారి విద్యా ప్రగతి, శిక్షణా కార్యక్రమాలు, భవిష్యత్ లక్ష్యాలు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థినులు క్రమశిక్షణ, కృషి, ధైర్యంతో చదువుకుని సమాజంలో మార్పు తేవగల శక్తిగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ, నాగారం మున్సిపల్ కమిషనర్, ప్రిన్సిపాల్ మరియు బోధన సిబ్బంది పాల్గొన్నారు. సంస్థ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది.చివరగా, విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, సమాన విద్యా అవకాశాలు అందించడంలో ప్రభుత్వ సంకల్పాన్ని మిక్కిలినేని మనూ చౌదరి పునరుద్ఘాటించారు.

## పీపీపీ మోడ్ అంటే అమ్మడం కాదు వైసీపీపై రఘురామ సెటైర్లు



**విశాఖపట్నం, అక్టోబరు23:** విశాఖపట్నానికి డాటా సెంటర్‌రావడం వల్ల ఎంతోమందికి ఉపాధి కలుగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు వ్యాఖ్యానించారు. గూగుల్ డేటా సెంటర్‌తో ఏపీకి బూస్టప్ వస్తోందని చెప్పుకొచ్చారు. ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వలన లక్షకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. విశాఖ డాటా సెంటర్ కారణంగా.. ఏపీకి పలు ఏఐ, ఐటీ ఆధారిత పరిశ్రమలు రావడం ఖాయమని ఉద్ఘాటించారు రఘురామ.(గురువారం) విశాఖపట్నంలో రఘురామ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. డేటా సెంటర్‌తో మంచి జరుగకపోతే అంత గొంతు ఎందుకు చించుకుంటారు. అని ప్రశ్నించారు. మెడికల్ కళాశాలల అంశంపై మంత్రి సత్యకుమార్ చాలా క్లారిటీ ఇచ్చారని గుర్తుచేశారు. పీపీపీ మోడ్ అంటే అమ్మడం కాదని.. 30 సంవత్సరాల తర్వాత ఇవి ప్రభుత్వపరం అవుతాయని స్పష్టం చేశారు రఘురామ.జగన్ హయాంలో నిర్ణయించిన డొనేషన్ల సీట్ల సంఖ్య కంటే తక్కువగానే డొనేషన్లు సీట్ల సంఖ్య ఉండే విధంగా మెడికల్ కాలేజీల పీపీపీ మోడ్‌ని కూటమి ప్రభుత్వం రూపొందించిందని నొక్కిచెప్పారు. మెడికల్ కాలేజీలపై వైసీపీ కోటి సంతకాలు చేసుకుంటారా..? లేదా ఐదు కోట్ల సంతకాలు చేసుకుంటారో వారి విచక్షణకే వదిలేస్తున్నామని విమర్శించారు. త్వరలోనే ప్రభుత్వం నుంచి మరో డీఎస్సీ నోటిఫికేషన్ వస్తోందని ఉద్ఘాటించారు. విశాఖ ఉత్తర నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. తమ నియోజకవర్గంలో కూడా నెలకి రెండుసార్లు చెక్కులు పంపిణీ చేస్తామని రఘురామకృష్ణం రాజు పేర్కొన్నారు.

## కత్తులు పట్టేవాడికి కంప్యూటర్ ఏం తెలుసు.. జగన్‌పై ఎంపీ ఫైర్



**విశాఖపట్నం, అక్టోబర్ 23:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. పులివెందుల ఎమ్మెల్యే స్క్రిప్ట్ ప్రసంగం చూశామని... అన్నీ అవస్తవాలే మాట్లాడారని వ్యాఖ్యలు చేశారు. ఏపీ ప్రజలతో పాటు దేశవిదేశాల్లో ఉన్న వారు తలదించుకునేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. జగన్ అన్‌పార్లమెంటరీ మాటలు మాట్లాడారని.. ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విశాఖలో డేటా సెంటర్‌పై ఆయన వ్యాఖ్యలు అనుచితంగా ఉన్నాయని మండిపడ్డారు. కత్తులు పట్టుకున్నవాడికి... కంప్యూటర్ కోసం ఏమి తెలుసని ప్రశ్నించారు. 'డేటా సెంటర్‌కు మీరు శంకుస్థాపన చేస్తే... మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు పూర్తి చేయలేదు' అని ఎంపీ నిలదీశారు.విశాఖకు డేటా సెంటర్ రావడం జగన్‌కు ఇష్టం ఉందా? లేదా?చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు... చంద్రబాబును ఘోరంగా అవమానించారన్నారు. జగన్‌లాగా వన్ టైమ్ సీఎం కాదని... చంద్రబాబు నాలుగు సార్లు సీఎం అయ్యారని తెలిపారు. హైదరాబాద్ అంటే గుర్తుకు వచ్చేది చంద్రబాబు అని అక్కడ అభివృద్ధి బాబు చలవే అని చెప్పుకొచ్చారు. ఈ విషయాన్ని ఇటు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. అటు బీఆర్ఎస్ నేతలు ఒప్పుకుంటున్నారని తెలిపారు. పరిపాలన రాజధాని పేరుతో వైసీపీ నేతలు విశాఖను దోచుకున్నారని.. ఐదేళ్లలో రాష్ట్రం సర్వనాశనం అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబును చూసి ఏపీకి పెట్టుబడులు వస్తుంటే... రావద్దని జగన్ మోహన్ రెడ్డి, ఆయన టీమ్ మెయిల్స్ పెడుతున్నారని మండిపడ్డారు. మద్యంపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నేతలకు లేదని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు.

## పలు పోలీస్ స్టేషన్లలో విశాఖ డీఐజీ తనిఖీలు



**అమరావతి, అక్టోబర్ 23:** వార్షిక తనిఖీల్లో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లను విశాఖ డీఐజీ గోపీనాథ్ జెట్టి తనిఖీలు చేశారు. పీఎస్ లలో కేసుల పురోగతి, సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్షన్ చేసామని చెప్పారు. ప్రాపర్టీ అఫెన్సస్ ఎక్కువగా ఉన్నాయని.. వాటిలో పురోగతి ఆశించిన మేర లేదని చెప్పారు. పోక్సో చట్టాలపై విద్యా సంస్థల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మిగతా శాఖలతో కలిసి మరింత అవగాహన కల్పిస్తామని చెప్పారు. సైబర్ క్రైం పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్న ఆయన.. సోషల్ మీడియా పోస్టులపై నిఘా పెడతామని చెప్పారు.ఫేక్ ఐడీలతో ఇతరులకు ఇబ్బంది కలిగించే పోస్టులు పెడితే చర్యలు తప్పవన్నారు. గంజాయి రవాణాపై గట్టి నిఘా పెట్టామని.. వినియోగం పైనా దృష్టి సారిస్తున్నామని చెప్పారు. అధిక వడ్డీలకు ఆశపడి ఫేక్ వాట్సాప్ మెసేజ్ లు, మెయిల్స్ నమ్మవద్దన్నారు. ఉత్తరాంధ్రలో మావోయిస్టు ప్రాబల్యం లేదని తెలిపారు. ఈ ప్రాంతానికి చెందిన వారు మావోయిస్టు ఉద్యమంలో ఉంటే బేషరతుగా లొంగిపోవాలని ఇప్పటికే పిలుపునిచ్చామని వివరించారు.

## విజయవాడ ఎంపీపై ఎమ్మెల్యే కొలికపూడి సంచలన వ్యాఖ్యలు



**అమరావతి :** వివాదస్పద వ్యాఖ్యలతో నిత్యం వార్తల్లో నిలిచే తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్‌ఈసారి సొంత పార్టీకి చెందిన ఎంపీపై అవినీతి ఆరోపణలు చేసి కలకలం సృష్టించాడు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ కోసం ఎంపీ కేశినేని చిన్ని రూ. 5 కోట్లు డిమాండ్ చేయగా వివిధ రూపాల్లో వాటిని అందజేసినట్లు వాట్సప్‌లో బ్యాంక్ స్టేట్‌మెంట్‌ను బహిర్గతం చేయడం ఏపీ రాజకీయాల్లో సంచలనం రేకెత్తిస్తుంది.రూ.60లక్షలను తన అకౌంట్ నుంచి, మిగతావి ఎంపీ పీఏ మోహన్‌కు తన స్నేహితులు అందజేశారని ఆరోపించారు. ఈ విషయంలో నిజం గెలవాలి.. నిజమే గెలవాలంటూ పోస్టు చేశారు. అయితే కొలికపూడి అబద్దాలు ఆడుతున్నారని ఎంపీ చిన్ని ఖండించారు. తాను ఎవరి దగ్గర డబ్బులు తీసుకోలేదని స్పష్టం చేశారు. తానేంటో విజయవాడ ప్రజలకు తెలుసని అన్నారు. కొలికపూడి గతంలో తనను దేవుడిగా పోల్చి నేడు దయ్యంగా వర్ణిస్తుండడాన్ని తప్పుబట్టారు.కాగా ఇరువురి మధ్య వివాదంపై టీడీపీ అధిష్టానం వెంటనే స్పందించింది. కొలికపూడి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఇరువురితో శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వీరిద్దరు వివాదాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి తగిన నిర్ణయం తీసుకోనున్నారు.

# పీపీపీ మోడ్ అంటే అమ్మడం కాదు వైసీపీపై రఘురామ సెటైర్లు

**విశాఖపట్నం, అక్టోబరు23:** విశాఖపట్నానికి డాటా సెంటర్ రావడం వల్ల ఎంతోమందికి ఉపాధి కలుగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు వ్యాఖ్యానించారు. గూగుల్ డేటా సెంటర్‌తో ఏపీకి బూస్టప్ వస్తోందని చెప్పుకొచ్చారు. ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వలన లక్షకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. విశాఖ డాటా సెంటర్ కారణంగా. ఏపీకి పలు ఏఐ, ఐటీ ఆధారిత పరిశ్రమలు గురువారం) విశాఖపట్నంలో రఘురామ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. డేటా సెంటర్‌తో మంచి జరుగకపోతే అంత గొంతు ఎందుకు చించుకుంటారు..? అని ప్రశ్నించారు. మెడికల్ కళాశాలల అంశంపై మంత్రి సత్యకుమార్ చాలా క్లారిటీ ఇచ్చారని గుర్తుచేశారు. పీపీపీ మోడ్ అంటే అమ్మడం కాదని.. 30 సంవత్సరాల తర్వాత ఇవి ప్రభుత్వపరం అవుతాయని స్పష్టం చేశారు రఘురామజగన్ హయాంలో నిర్ణయించిన డొనేషన్ల సీట్ల సంఖ్య కంటే తక్కువగానే



డొనేషన్లు సీట్ల సంఖ్య ఉండే విధంగా మెడికల్ కాలేజీల పీపీపీ మోడ్‌ని కూటమి ప్రభుత్వం రూపొందించిందని నొక్కిచెప్పారు. మెడికల్ కాలేజీలపై వైసీపీ కోటి సంతకాలు చేసుకుంటారా..? లేదా ఐదు కోట్ల సంతకాలు చేసుకుంటారో వారి విచక్షణకే వదిలేస్తున్నామని విమర్శించారు. త్వరలోనే ప్రభుత్వం నుంచి మరో డీఎస్సీ నోటిఫికేషన్ వస్తోందని ఉద్ఘాటించారు. విశాఖ ఉత్తర నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. తమ నియోజకవర్గంలో కూడా నెలకి రెండుసార్లు చెక్కులు పంపిణీ చేస్తామని రఘురామకృష్ణం రాజు పేర్కొన్నారు.

# నవంబర్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా డి.డి.ఓ. కార్యాలయాలు ప్రారంభించండి

**అమరావతి, అక్టోబర్ 23:** నవంబర్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా డి.డి.ఓ. కార్యాలయాలు ప్రారంభించండి: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ పాలనాపరమైన సంస్కరణలు తీసుకువచ్చామని ఉప ముఖమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ చెప్పారు. వాటి ఫలాలు ప్రజలకు సక్రమంగా అందించే బాధ్యత ఉద్యోగులపై ఉందని అన్నారు. ఇందుకోసం నవంబర్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రాంతీయ అభివృద్ధి అధికారుల (డి.డి.ఓ.) కార్యాలయాలు ప్రారంభించాలని ఆదేశించారు.గురువారం) మధ్యాహ్నం పంచాయతీరాజ్ ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. క్లస్టర్ విధానం రద్దు చేసి, 13,351 గ్రామ పంచాయతీలను స్వతంత్ర యూనిట్లు చేయడం ద్వారా గ్రామీణులకు మెరు గైన సేవలు అందించే వెసులుబాటు తీసుకువచ్చామని చెప్పారు. పల్లెల్లో కనీస మౌలిక వసతుల కల్పనకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని,



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పంచాయతీలు, గ్రామీణాభివృద్ధికి నిధులు సమకూరుస్తున్నామని పవన్ తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులతోపాటు, పంచాయతీలు ఆర్థిక స్వయం ప్రతిపత్తి సాధించే విధంగా సరికొత్త ప్రణాళికలు రూపొ ందించాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. నిధులు సమకూర్చడంలోను, పాలనాపరమైన సంస్కరణల్లోనూ కూటమి ప్రభుత్వం ఎంతో సానుకూల దృక్పథంతో ఉందన్నారు. ఆ ఫలితాలు ప్రజలకు చేర్చి, పల్లెల అభివృద్ధిలో ఉద్యోగులు క్రియాశీలక బాధ్యత తీసుకోవాలన్నారు.నిధుల వినియో గం, పాలన సంస్కరణల అమలుపై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు సమీక్షలు చేపట్టాలని డిప్యూటీ సీఎం దిశానిర్దేశం చేశారు. పల్లె పండగ 2.0 ద్వారా గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి ప్రణాళిక అందించాలని ఆదేశించారు.

# భారీ వర్షాలు అత్యవసర నిధుల మంజూరుకు సీఎం ఆదేశం

**అమరావతి, అక్టోబర్ 23:** దుబాయ్ పర్యటనలో బిజీబిజీగా ఉన్నప్పటికీ రాష్ట్రంలో వర్ష ప్రభావ పరిస్థితులపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాజాగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై దుబాయ్ నుంచి అధికారులతో మరోమారు సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తీసుకోవాల్సిన చర్యలపై మంత్రులు, సీఎస్, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో మాట్లాడారు. వర్ష ప్రభావిత నెల్లూరు, ప్రకాశం, కడప, తిరుపతి, అన్నమయ్య జిల్లాల పరిస్థితిపై ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీజీఎస్ అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు రూ.2 కోట్ల చొప్పున, మిగతా వర్ష ప్రభావిత జిల్లాలకు రూ.1 కోటి చొప్పున అత్యవసర నిధుల మంజూరుకు సీఎం ఆదేశాలు జారీ చేశారు.వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను పంపాలని సూచనలు చేశారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. రెవెన్యూ, డిజాస్టర్, పోలీస్, ఇరిగేషన్, మున్సిపల్,



ఆర్ అండ్ బి విద్యుత్ శాఖలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు సీఎం. లోతట్టు ప్రాంతాల్లోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. రిలీఫ్ కేంద్రాల్లో బాధితులకు నాణ్యమైన ఆహారం, పిల్లలకు పాలు అందించాలని అధికా రులకు సీఎం చంద్రబాబు సూచించారు.దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో ఇప్పటికే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు సీఎంకు కలెక్టర్లు వివరించారు. కాలువ, చెరువు గట్లకు గండ్లు పడకుండా బలహీనంగా ఉన్న చోట్ల పటిష్ట పరచాలని.. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. పంట నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు.

# ఎమ్మెల్యే పరిటాల సునీత వార్నింగ్ నిర్లక్ష్యంపై చర్యలు తప్పవ్

**అనంతపురం:** విస్తృతస్థాయి సమవేశానికి పూర్తి సమాచారంతో కాకుండా నిర్లక్ష్యంగా వస్తే చర్యలు తప్పవని కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి పరిధిలోని సొసైటీల సీఈఓలు, బ్యాంకుల అధికారులు, ఉద్యోగులపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోవాలని సూచించారు. మండలంలోని ఆర్ కన్వెన్షన్ హాల్‌లో రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని పీఏసీఎస్‌ల పాలకవర్గం, సంఘం సిబ్బంది, ఏడీసీసీ బ్యాంకు మేనేజర్లు, సూపర్‌వైజర్ల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.సమావేశానికి ఎమ్మెల్యే పరిటాల సునీత, ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్ హాజరయ్యారు. సొసైటీల సీఈఓలు తమ పరిధిలోని రైతులు, రుణాలు, ఇతరత్రా వాటి గురించి తెలియజేశారు. ఇందులో కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లికి సంబంధించిన అధికారులు సరైన వివరాలు వెల్లడించకపోవడం పట్ల ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతులకు పంట రుణాలు ఇచ్చేందుకు



కూడా అధికారులు నిబంధనలు అంటూ అడ్డు చెబుతున్నారని పలువురు సొసైటీల చైర్మన్లు ప్రస్తావించారు.వైసీపీ హయాంలో అక్రమంగా ఇచ్చిన రుణాలపై విచారణ చేయాలన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముట్టిమండుగు కేశవరెడ్డి మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో అనువుగాని చోట గోదాములు కట్టారన్నారు. కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చడానికే వాటిని నిర్మించారన్నారు. అవన్నీ బ్యాంకులకు భారంగా మారాయన్నారు. కొండగుట్టల్లో కడితే వాటిని ఎలా వినియోగించుకోవాలో అర్థంకావట్లేదన్నారు. త్వరలోనే వన్‌టైం సెటిల్‌మెంట్ అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంకు సీఈఓ సురేఖ, డీజీఎం రాంప్రసాద్, రాప్తాడు నియోజకవర్గంలోని సింగిల్ విండో అధ్యక్షులు లక్ష్మీనారాయణ, పాముదాయి రఘు, కృష్ణమోహన్ చౌదరి, నరసింహులు, నెట్టెం వెంకటేశ్వర్లు, ముత్యాలు, గోపాల్, లింగన్న, బ్రహ్మానందరెడ్డి, కన్వీనర్లు జింకా సూర్యనారాయణ, కొండప్ప, శ్రీనివాసులు, ముత్యాలురెడ్డి, సీనియర్ నాయకులు రామ్మూర్తినాయుడు, సుధాకర్‌నాయుడు, రంగయ్య, దండు ఓబులేసు, వేణుగోపాల్ పాల్గొన్నారు.

# భోగాల కోసం రుషికొండ ప్యాలస్ కట్టించుకున్న పెద్ద మనిషి జగన్

**అమరావతి, అక్టోబర్ 23:** సర్వేపల్లి ఎమ్మెల్యే, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగన్ చేసిన కామెంట్లు చూస్తే పాపాలు చేసే వాళ్లు నీతులు చెప్పినట్లు ఉన్నాయని దుయ్యబట్టారు.ఇక సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ..' తాను చేసే నకిలీ మద్యం వ్యవహారంతో తనకు సంబంధం లేదని జగన్ బుకాయిస్తాడు. తనకు సంబంధం లేని గూగుల్ అంశంలో తానే క్రెడిట్ దక్కించుకునేలా మాట్లాడుతున్నాడు. డ్రాయర్ల కంపెనీని వెళ్లగొట్టిన వ్యక్తి డేటా కంపెనీ తెచ్చారట. ఇలాంటివి మాటలు చెప్పుకోవడానికైనా సిగ్గుండాలి, మాట్లాడ్డానికైనా జగన్ బుద్ధి ఉండాలి. డేటా సెంటరంటే దానికేం సీన్ లేదు. అదో గొడౌన్ మాత్రమేనని సాక్షిలో రాయిస్తారు. మళ్లీ దాన్ని రాష్ట్రానికి తానే తీసుకొచ్చానని అంటాడు. అప్పట్లో కియా కార్ల కంపెనీని తెచ్చింది.. తన తండ్రేనని, ఇప్పుడు గూగుల్ సంస్థను తానే తెచ్చానని చెప్పుకుంటున్నాడు. గూగుల్ సంస్థనైనా తాడేపల్లి ప్యాలెస్ గూట్లో పెట్టేసే ఇంటర్నేషనల్ నేరస్తుడు జగన్. పెట్టుబడులు రాకుండా చేసి... సొంత కంపెనీల ద్వారా మద్యం సరఫరా చేయించి ప్రజా



ధనాన్ని గుటుక్కుమని మింగిన జగన్... గూగుల్ తెచ్చారా...ఇక మద్యం విషయంలోనూ జగన్ అనేక అసత్య మాట్లాడారు.స ర్వేపల్లి ఎమ్మెల్యే, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగన్ చేసిన కామెంట్లు చూస్తే పాపాలు చేసే వాళ్లు నీతులు చెప్పినట్లు ఉన్నాయని దుయ్యబట్టారు. జనార్దన్ రావు-జోగి బంధం బయటపడిన తర్వాత కూడా ఇంకా అవాకులు చవాకులు పేల్చుతున్నారు. జోగి-జనార్దన్ రావు కాంబినేషనులో నకిలీ మద్యాన్నితయారు చేయించింది చాలక... ఇంకా పిచ్చి కబుర్లు చెబుతారా?. క్యూఆర్ కోడ్ తో వాస్తవాలేంటో తెలుసుకోండంటే... డైవర్షన్ అంటావేంటి జగన్. మద్యం బాటిళ్లపై క్యూఆర్ కోడ్ దుకాణదారులే కాదు... వినియోగదారులు కూడా స్కాన్ చేసుకోవచ్చు. కావాలంటే జగన్ కూడా స్కాన్ చేసి తెలుసుకోవచ్చు. భోగాల కోసం రుషికొండ ప్యాలెస్ కట్టుకున్న పెద్ద మనిషి... భోగాపురం ఎయిర్ పోర్టు గురించి మాట్లాడ్డం విడ్డూరంగా ఉంది. ఇన్నాళ్లూ జగన్ సగం పిచ్చోడనుకున్నాం.. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలను చూస్తే...పూర్తి గా పిచ్చోడు అని తెలిసింది' అంటూ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిఅన్నారు.

# మోదీ నాయకత్వంలో ఒక్క ఏడాదిలోనే 200కి పైగా కీలక మైలురాళ్లు : ఇస్రో

**న్యూ ఢిల్లీ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత అంతరిక్ష రంగం 2025లో అద్భుత పురోగతిని సాధించిందని ఇస్రో ఛైర్మన్ వీ నారాయణన్ అన్నారు. ఈ ఒక్క ఏడాదిలోనే ఏకంగా 200కిపైగా కీలక మైలురాళ్లను అధిగమించామని తెలిపారు. బెంగళూరులో ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాంక్లేవ్ 2025కర్టన్ రైజర్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రూ. 400 కోట్లతో మూడో లాంఛ్ ప్యాడ్?ను తమిళనాడులో నిర్మించేందుకు ఆమోదం పొందామని వెల్లడించారు. ప్రయోగాల సామర్థ్యాన్ని పెంచేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు."ప్రధాని మోదీ నేతృత్వంలో జనవరి నుంచి ఇప్పటి వరకు దాదాపు 200కి పైగా కీలక మైలురాళ్లను సాధించాం. జనవరి 6న ఆదిత్య ఎల్ 1 మిషన్ నుంచి సేకరించిన 10 టెరాబైట్ల సాంకేతిక డేటాను విడుదల చేశాం. ఆ తర్వాత ఫిబ్రవరిలోనే మరికొంత డేటాను రిలీజ్ చేశాం. ఇప్పటి వరకు ఆదిత్య మిషన్ నుంచి దాదాపు 15 టెరాబైట్ల డేటాను ప్రచురించాం. తొలిసారిగా ఆర్బిట్ డాకింగ్ ప్రయోగం స్పేడెక్స్‌ను జనవరి 16న చేపట్టాం. గంటకు 28,400కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే రెండు ఉపగ్రహాలను డాకింగ్ చేశాం. ఆల్గారిథమ్స్, కెమెరాలుతో పాటు వివిధ వ్యవస్థలను ఉపయోగి ంచి ఈ రెండు శాటిలైట్లను విజయవంతంగా డాకింగ్ చేశాం. ఫలితంగా ప్రపంచంలోనే స్పేస్ డాకింగ్ చేసిన నాలుగో దేశంగా భారత్ రికార్డ్ సృష్టించింది. జనవరి 29న జీఎస్ఎల్వీ- ఎఫ్ 15 మిషన్



ప్రయోగించాం. ఇది శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి చేసిన వందో ప్రయోగం.వీ. నారాయణన్, ఇస్రో చైర్మన్గగన్‌యాన్ ప్రాజెక్ట్ప్రస్తుతం చివరి దశకు వచ్చిందని, దాదాపు 85-90 పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. వీటిపై ప్రస్తుతం అంతర్గత పరీక్షలు, సాఫ్ట్?వేర్? పనితీరును పరిశీలిస్తున్నామని చెప్పారు. దీనికంటే ముందుగా మూడు మానవ రహిత మిషన్?లు చేపడతామని వెల్లడించారు. బ్లూబర్డ్ కమ్యూనికేషన్ ఉపగ్రహం ఇస్రోకు అందిందని, ప్రయోగానికి సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. దీని లాంఛ్ తేదీ ప్రధాని మోదీ సరైన సమయంలో ప్రకటిస్తారని, ఈ ఏడాది చివరి నాటికి లక్ష్యంగా పెట్టుకున్నామని గుర్తు చేశారు. చంద్రయాన్ 4 మిషన్ ప్రయోగానికి సన్నాహా దశలో ఉన్నామని, దీని ద్వారా సామర్థ్యాన్ని మరి ంత పెంచుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశా రు. గగన్‌యాన్, చంద్రయాన్, బ్లూబర్డ్ ప్రాజె క్టులు అంతరిక్ష, శాస్త్ర, సాంకేతిక రంగంలో భారత ఆత్మనిర్భరతను చాటుతాయని చెప్పారు. శాస్త్ర, సాంకేతిక రంగాల వారు ఒకే వేదికపై కలిసేందుకు-2025 ఎంతగానో ఉపయోగపడుతుందని ఇస్రో ఛైర్మన్ నారాయణన్ అన్నారు. పరస్పరం ఆలోచనలు పంచుకుని కలిసి పని చేస్తూ వచ్చే రెండు దశాబ్దాలకు మన విజన్?ను రెడీ చేయాలని సూచించారు. గగన్? యాన్, చంద్రయాన్ లాంటి ప్రాజెక్టులు సాధిచండం కేవలం ఇస్రో ఘనత మాత్రమే కాదని, ఇందులో భారత సాంకేతి క వ్యవస్థ ఉమ్మడి కార్యచరణ, సామర్థ్యం కనిపిస్తుందని తెలిపా రు. -2025 కార్యక్రమాన్ని శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖ నిర్వహిస్తుంది. ఇందులో స్పేస్ డిపార్ట్‌మెంట్, ఇన్ఫర్‌మేషన్ టెక్నాలజీ శాఖ, డీఆర్?డీఓ లాంటి సంస్థలు భాగస్వామం అవుతాయి. ఇందులో 40కి పైగా సాంకేతిక స్టార్టప్? సంస్థలు వారి ఆవిష్కరణలను ప్రదర్శిస్తారు.

# వికాసానికి, వినాశనానికి మధ్య పోరు
## బీహార్ ఎన్నికల ప్రచారంలో జేపీ నడ్డా



**బీహార్:** బీహార్ ఎన్నికలను ఎన్డీయే 'వికాసానికి', ఇండియా కూటమి 'వినాశనానికి' మధ్య జరుగుతున్న పోరుగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు కేంద్ర మంత్రి జేపీ నడ్డా చెప్పారు. భాగస్వామ్య పక్షాలను అంతంచేసే పరాన్నజీవి పార్టీగా ఆయన కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. లాలూప్రసాద్ యాదవ్‌నేతృత్వంలోని ఆర్జేడీ.. రంగ్‌దారీ (దోపిడీ), జంగల్‌రాజ్ (ఆటవిక పాలన), దాదాగిరీ (దౌర్జన్యం) లకు ప్రతీక అని విమర్శించారు.బీహార్‌లోని ఔరంగాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. తాను పట్నాలోనే పుట్టానని, బీహార్‌లోనే 20 ఏళ్లు గడిపానని చెప్పారు. ఆర్జేడీ చీకటి యుగం గురించి తనకు తెలుసని నడ్డా పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తామని, వలసలను అడ్డుకుంటామని తేజస్వీ యాదవ్ ఇచ్చిన హామీలు 'భూమికి ఉద్యోగం కుంభకోణం'లో ఆర్జేడీ ప్రమేయాన్ని గుర్తుచేస్తున్నాయని విమర్శించారు.మాజీ గ్యాంగ్‌స్టర్ షహబుద్దీన్ తనయుడు ఒసామాకు రఘునాథ్‌పుర్ నుంచి టికెట్ ఇవ్వడంపై మండిపడ్డారు. బీహార్ విషయంలో ఆ పార్టీకి ఎంత శ్రద్ధ ఉందో ఇది తేటతెల్లం చేస్తుందన్నారు. తేజస్వి యాదవ్ ఆచరణలో సాధ్యంకాని హామీలు ఇస్తున్నారని బీజేపీ ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు. '2.6 కోట్ల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని తేజస్వి చెబుతున్నారు. దీనికి రూ.12 లక్షల కోట్లు అవసరమవుతాయి. రాష్ట్ర మొత్తం బడ్జెట్ దాదాపు రూ.3 లక్షల కోట్లు. మరి ఎక్కడి నుంచి ఉద్యోగాలు కల్పిస్తారు?' అని ప్రశ్నించారు. ఓటర్లకు ఆర్జేడీ తప్పుడు వాగ్దానాలు ఇస్తోందని, ఆ పార్టీని రాష్ట్ర ప్రజలు విశ్వసించరని చెప్పారు..

# బంగారం అవకతవకల కేసు శబరిమల ఆలయ మాజీ అధికారి అరెస్టు

**శబరిమల:** శబరిమల ఆలయంలో వెలుగు చూసిన బంగారం అవకతవకలపై దృష్టిసారించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) బుధవారం ఆలయ మాజీ అధికారి మురారి బాబును అదుపులోకి తీసుకుంది. గురువారం ఆయన బంధువులకు ఈ విషయాన్ని అధికారికంగా తెలియజేసింది. మురారి బాబును కలుసుకునేందుకు కూడా వారిని అనుమతించింది. త్వరలో సిట్ మురారి బాబును మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచి ఆయన కస్టడీ కోరనుంది .శబరిమల గర్భగుడి పక్కన ఉన్న ద్వారాపాలకులు, ఆలయ ద్వారాలపై ఏర్పాటు చేసిన బంగారు తాపడాలు బరువు తగ్గిన విషయం ప్రస్తుతం కేరళలో కలకలం రేపుతోంది. హైకోర్టు ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు బృందం రంగంలోకి దిగింది. ఇప్పటికే ఈ కేసులో ప్రధాని నిందితుడిగా ఉన్న ఉన్నికృష్ణన్‌ను సిట్ అరెస్టు చేసింది. బంగారు పూతతో ఉన్న ఆ రాగి తాపడాలకు మరమ్మతుల పనులను స్పాన్సర్ చేసేందుకు



ఉన్నికృష్ణన్ 2019లో ముందుకొచ్చారు. వాటిని తొలగించే సమయంలో బరువు 42.8 కిలోలుగా ఉంది. తాపడాల మరమ్మతుల తరువాత తూచి చూడగా బరువు 38.28 కేజీలుగా తేలింది. దీంతో, ఈ అంశం వివాదాస్పదంగా మారింది ఈ కేసుకు సంబంధించి అప్పట్లో విచారణ జరిపిన ట్రావెన్‌కోర్ దేవశ్వమ్ బోర్డు (టీడీబీ).. అవకతవకలు జరిగాయని తేల్చింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆలయ అధికారి మురారిని సస్పెండ్ చేసింది. ఈ క్రమంలో సిట్ అధికారులు బుధవారం మురారిని ఆయన నివాసంలోనే అరెస్టు చేసి తిరువనంతపురంలోని క్రైమ్ బ్రాంచ్ ఆఫీసుకు తరలించారు. అనంతరం అరెస్టు గురించి ఆయన కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. బంగారం లెక్కల అవకతవకలకు సంబంధించి రెండు కేసుల్లో మురారి బాబు నిందితుడిగా ఉన్నా రు. అయితే, తనపై వచ్చిన ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. బంగారు తాపడాల మరమ్మ తులకు సంబంధించి తాను ప్రాథమిక నివేదిక మాత్రమే ఇచ్చానని చెప్పారు. తుది అనుమతులు ఉన్నతాధికారులు ఇచ్చారని అన్నారు. ఇక ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఉన్నికృష్ణన్ అక్టోబర్ 30 వరకూ సిట్ కస్టడీలో ఉంటారు

# మహాఘట్బంధన్ సీఎం అభ్యర్థిగా తేజస్వి యాదవ్



**బీహార్ :**బీహాంలో మహాఘట్బంధన్ తరపు సీఎం అభ్యర్థి గా ఆర్జేడీ అగ్ర నాయకుడుతేజస్వి యాదవ్ ను ఎన్నుకున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అశోక్ గెహ్లాట్ వెల్లడించారు. ఆలిండియా కాంగ్రెస్ కమిటీ అశోక్ గెహ్లాట్‌ను బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం సీనియర్ ఎన్నికల పరిశీలకుడిగా నియమించింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీలను సంప్రతించిన అనంతరం తేజస్వియాదవ్‌ను ప్రతిపక్ష కూటమి తరపు సీఎం అభ్యర్థిగా ఎన్నుకోవాలని నిర్ణయించామని గెహ్లాట్ పట్నాలో నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో చెప్పారు. వికాస్ శీల్ ఇన్సాన్ పార్టీ అధ్యక్షుడు ముఖేశ్ సహానీని డిప్యూటీ సీఎం అభ్యర్థిగా ఎన్నుకున్నట్లు తెలిపారు. తేజస్వి యాదవ్ యువకుడని, ఆయనకు సుదీర్ఘ భవిష్యత్తు ఉన్నదని ఆయన అన్నారు.దేశంలో అనేక సమస్యలు ఉన్నాయని, అయినా అధికార ఎన్డీయూ కూటమికి పట్టింపులేదని గెహ్లాట్ విమర్శించారు. ఎన్డీయే సర్కారు పాలనాతీరు ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్నదని మండిపడ్డారు. రాష్ట్రంలో కూడా ఎన్డీయే సర్కారు తీరుతో నిరుద్యోగం పెరిగిపోయిందని ఆరోపించారు. అధికార కూటమి పాలనతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని, మార్పు కోరుకుంటున్నారని చెప్పారు.కాగా బీహార్‌లో నవంబర్ 6, 11 తేదీల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్లను లెక్కించనున్నారు. అధికార ఎన్డీయే, ప్రతిపక్ష మహాఘట్బంధన్ కూటమిల మధ్య ప్రధానంగా పోరు జరగనుంది.

# నూతన సీజేఐ నియామక ప్రక్రియ షురూ

**న్యూ ఢిల్లీ :** భారత ప్రధాన న్యాయమూర్తి ఎంపిక ప్రక్రియను ప్రభుత్వం గురువారం ప్రారంభించింది. ప్రస్తుత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పదవీ కాలం నవంబర్ 23న ముగియనున్న నేపథ్యంలో తదుపరి సీజేఐ కోసం కసరత్తు చేపట్టింది. ఈ నేపథ్యంలో తదుపరి సీజేఐ పేరును సిఫారసు చేయాలని సీజేఐ జస్టిస్ గవాయ్‌ను కోరుతూ కేంద్ర న్యాయ శాఖ లేఖ రాసింది. గురువారం సాయంత్రం లేదా శుక్రవారం నాటికి పేరును పంపాలని కోరింది. నిబంధనల ప్రకారం ప్రస్తుత సీజేఐ తర్వాత సీనియర్‌గా ఉన్న సుప్రీంకోర్టు న్యాయమూర్తికి తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా అవకాశం లభిస్తుంది. ఈ మేరకు తగిన సమయంలో కేంద్ర న్యాయ శాఖకు ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి సిఫారసు చేయాల్సి ఉంటుంది. సాధారణంగా పదవీ విరమణకు నెల ముందే ఈ ప్రక్రియ ప్రారంభమవుతుంది. జస్టిస్ గవాయ్ తర్వాత జస్టిస్ సూర్యకాంత్ సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తిగా ఉన్నారు. ఆయనకేగా అవకాశం దక్కనుంది. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియమితులైతే నవంబరు 24న ఆయన బాధ్యతలు చేపడతారు. ఆయన దాదాపు 15నెలల పాటు అంటే 2027



ఫిబ్రవరి 29 వరకూ సీజేఐగా కొనసాగుతారు.జస్టిస్ సూర్యకాంత్? 1962 ఫిబ్రవరి 10న హరియాణాలోని హిసార్‌లో మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. 1981లో అక్కడి ప్రభుత్వ పోస్ట్‌గ్రాడ్యుయేట్ కాలేజీలో గ్రాడ్యుయేషన్, 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్సిటీలో లా డిగ్రీ పట్టా అందుకున్నారు. అనంతరం హిసార్‌లోనే న్యాయవాద వృత్తి మొదలుపెట్టారు. 1985లో పంజాబ్ హరియాణా హైకోర్టులో ప్రాక్టీసు చేయడం కోసం ఛండీగడ్‌కు వెళ్లారు. ఆ తర్వాత 2000 జులై 7న అత్యంత పిన్నవయస్సులో హరియాణా అడ్వొకేట్ జనరల్‌గా నియమితులయ్యారు. 2004 జనవరి 9న పంజాబ్ హరియాణా హైకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం 2018 అక్టోబరు 5న హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2019 మే 24న సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి అందుకున్నారు. దీంతో పాటు 2024 నవంబరు 12 నుంచి సుప్రీంకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్‌గా పనిచేస్తున్నారు.సీజేఐ జస్టిస్? బీఆర్? గవాయ్?పై దాడికి యత్నంకాగా, ఇటీవలె ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్? బీఆర్? గవాయ్?పై దాడికి యత్నించారు. ఓ కేసు విచారణ సమయంలో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్‌పై న్యాయవాది కిశోర్ తన కాలి బూటుతో దాడికి ప్రయత్నించారు. అయితే, భద్రతా సిబ్బంది అప్రమత్తమై దాన్ని అడ్డుకొని ఆయన్ను బయటకు తరలించారు. ఈ క్రమంలో సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించేది లేదంటూ న్యాయవాది నినాదాలు చేశారు. ఈ ఘటనతో సుప్రీం కోర్టులో ఒక్కసారిగా గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. అయితే, ఈ ఘటనను ప్రధాని నరేంద్ర మోదీతో పాటు పలు రాజకీయ పార్టీల నేతలు, న్యాయవాదుల సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.

# బ్యాంకు తనఖా హక్కులకు
## - అట్రాసిటీ చట్టం నిబంధనలు అడ్డు కాదు




**న్యూఢిల్లీ, అక్టోబరు 22 :** బ్యాంకులు చట్టబద్దంగా తనఖా పెట్టుకున్న ఆస్తులను స్వాధీనం చేసుకోకుండా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టంలోని ఎస్సీ, ఎస్టీల ఆస్తులు, భూముల రక్షణ నిబంధనలు అడ్డుకోవని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. సన్‌దేవ్ అప్లయెన్సెస్ లిమిటెడ్ అనే సంస్థకు 2013లో యాక్సిస్ బ్యాంకు రూ.16.69 కోట్ల రుణాన్ని మంజూరు చేసింది. ఇందుకు మహారాష్ట్ర వాసాయిలోని స్థిరాస్తులను తనఖా పెట్టారు. అయితే ఆ రుణాన్ని చెల్లించడంలో విఫలమవడంతో 2017లో బ్యాంకు.. తనఖా పెట్టిన ఆస్తుల స్వాధీనానికి ఉపక్రమించింది. ఇది సివిల్ వివాదానికి దారితీసింది. ఈ వివాదంలో ఉన్న ఒక వ్యక్తి జాతీయ షెడ్యూలు తెగల కమిషన్‌ను ఆశ్రయించగా కమిషన్ యాక్సిస్ బ్యాంకు ఎండీ, సీఈవోలు తన ముందు వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశాలు ఇచ్చింది. దీంతో యాక్సిస్ బ్యాంకు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా విచారణ చేపట్టిన కోర్టు జాతీయ ఖకమిషన్ ఆదేశాలపై స్టే ఇచ్చి, కమిషన్‌కు ఈ అంశంపై విచారణ పరిధి లేదని స్పష్టం చేసింది.

# మహాగఠ్‌బంధన్ సీఎం అభ్యర్థిగా తేజస్వీ యాదవ్

**బిహార్:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు విపక్ష కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్‌జేడీ నేత తేజస్వీ యాదవ్‌ను మహాగఠ్?బంధన్ ప్రకటించింది. అలాగే ఉపముఖ్యమంత్రి అభ్యర్థిగా కూటమికి చెందిన వికాస్ శీల్ ఇన్సాన్ పార్టీ అధినేత ముఖేశ్ సహాని పేరును వెల్లడించింది. గురువారం పట్నాలో నిర్వహించిన సమావేశంలో మహాగఠ్‌బంధన్ పార్టీల నేతలు హాజరయ్యారు. కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిపై ఏకాభిప్రాయానికి వచ్చి తేజస్వీ పేరును ఖరారు చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ సీనియర్ నేత అశోక్ గెహ్లాత్ ప్రకటించారు.కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, మాతో పాటు ఉన్న నేతలంతా కలిసి ఈ నిర్ణయం తీసుకున్నట్లు అశోక్



గెహ్లాత్ ప్రకటించారు. 'ఈ ఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వీ యాదవ్‌కు మద్దతు ఇవ్వాలని నిర్ణయించా. ఆయన యువకుడు, ఎంతో భవిష్యత్ ఉంది. నేను అనుభవంతో చెబుతు న్నాను. ఆయనకి చాలా భవిష్యత్తు ఉంది. ప్రజలు ఆయనతో ఉన్నారు. ఆయన సంకల్పం ఉన్న యువకుడు. ఉద్యోగాలు, ఇతర హామీలపై ఆయన ఏం చెప్పారో దానికి కట్టుబడి ఉంటారు. ఎన్?డీఏ ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో ప్రకటించాలి' అని అశోక్ గెహ్లాత్ సవాల్ విసిరారు.

# దమ్ముంటే మమ్మల్ని ఎదుర్కో

**ఆఫ్ఘాన్ :**ఆఫ్ఘాన్ తో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ ఉగ్రవాదులు పాక్ ప్రభుత్వానికి తలనొప్పిగా మారారు. పాక్ ఆర్మీ చీఫ్ మార్షల్ ఆసిం మునీర్ కు టీటీపీ తీవ్ర హెచ్చరికలు చేసింది. దమ్ముంటే తమను ఎదుర్కోవాలంటూ సవాల్ తమ మీదకు సైనికులను పంపి ంచడం మానుకోవాలని, బదులుగా పాక్ ఉన్నతాధికారులే యుద్ధభూమికి రావాలని సవాల్ చేసిం ది. ఈ మేరకు అక్టోబర్ 8న ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో జరిగిన ఆకస్మిక దాడి దృశ్యాలను టీటీపీ విడుదల చేసింది. ఈ దాడిలో 22 మంది పాక్ సైనికులు మరణించినట్లు పేర్కొంది. అయితే, ఈ వీడియోలో కనిపించిన కమాండర్ కాజిమ్‌గా పాక్ అధికారులు గుర్తించారు. ఈ మేరకు కాజిమ్ తలపై 10కోట్ల పాకిస్థానీ రూపాయల రివార్డు ప్రకటించారు. అతడి ఆచూకీ చెప్పిన వారికి ఈ మొ త్తం ఇస్తామని వెల్లడించారు.



# మోదీ మాటిచ్చారు ఈ ఏడాది చివరినాటికి


**రష్యా :** మోదీ మాటిచ్చారు.. ఈ ఏడాది చివరినాటికి రష్యా నుంచి భా రత్ చమురు కొనుగోలు చేసే విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ అదేమాటే మాట్లాడుతున్నారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయదని తెలిపారు. ఈ ఏడాది చివరి నాటికి రష్యా నుంచి భారత్ చమురు దిగుమతులను భారీ గా తగ్గిస్తుందని పునరుద్ఘాటించారు. ఈ మేరకు భారత్ నుంచి తనకు హామీ వచ్చినట్లు వెల్లడించారు.'ఈ ఏడాది చివరి నాటికి రష్యా చమురు దిగుమతులను భారత్ గణనీయంగా తగ్గిస్తుంది. తగ్గింపు క్రమంగా ఉంటుంది.ఈ సదస్సు నేపథ్యంలో మలేషియాతోపాటూ కంబోడియాలో కూడా ప్రధాని పర్యటించాలని తొలుత భావించారు. అయితే, తాజాగా ఆయన ఈ సదస్సుకు వెళ్లకపోవడంతో.. కంబోడియా పర్యటన కూడా వాయిదా పడింది. ఈ సమ్మిట్‌కు అమెరికా అధ్యక్షుడు



డొనాల్డ్ ట్రంప్ సహా అనేక దేశాల నాయకులు హాజరుకానున్నారు. ప్రధాని మోదీ గైర్హాజరు నేపథ్యంలో ట్రంప్ ఇది మంచి చర్య. ఈ విషయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాకు హామీ ఇచ్చారు' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. కాగా, ఈ విషయంపై ట్రంప్ గత కొన్ని రోజులుగా సొంత ప్రకటనలు చేస్తూ వస్తున్నారు. ఈ అంశాన్ని ఆయన గతంలోనూ పేర్కొన్న విషయం తెలిసిందే. భారత్ ఇప్పటికే వెనక్కి తగ్గిందని, రష్యా నుంచి ఆయిల్ కొనడాన్ని ఆపేసిందంటూ ప్రకటనలు చేస్తున్నారు. అయితే, ట్రంప్ ప్రకట నలను భారత్ ఎప్పటికప్పుడు ఖండిస్తూ వస్తోంది. అయినప్పటికీ ట్రంప్ మళ్లీ మళ్లీ ఇలాంటి ప్రకటనలే చేస్తుండటం గమనార్హం

# డబుల్ ఇంజిన్‌తో పెరిగిన కాలుష్యం !

దీపావళితో దేశరాజధాని ఢిల్లీ కాలుష్యం మరోమారో చర్చకు వస్తుంది. నిజానికి కాలుష్యానికి మూలం కనుక్కుని పనిచేయాలన్న పట్టుదల ప్రభుత్వంలో లేదు. ఆప్ ఉన్నప్పుడు, ఇప్పుడు బిజెపి అధికారంలోకి వచ్చినా పరిస్థితి మారడం లేదు. డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చినా ఢిల్లీ కాలుష్యంపై కదలిక లేదు. ఇంత కాలం ఆప్‌ను తిట్టి పోసిన బిజెపి ఏం చేయబోతున్నదో చెప్పడం లేదు. అసలు కాలుష్యం ఎక్కడి నుంచి ఎలా వస్తున్నదన్న దానిపై అధ్యయనాలు ఉన్నాయి. యమునా కాలుష్యం కూడా ఉంది. వరదలు వస్తే ఢిల్లీని ముంచెతుతున్నాయి. ఇవి మానవ తప్పిదాల వల్ల జరుగుతున్న అనర్థాలు. వీటిని కఠిన నిర్ణయాలతో అరికట్టవచ్చు. కానీ రాజకీయాల కారణంగా పనులు చేయడం లేదు. బిజెపి చిత్తశుద్దిని చాటుకుని ఢిల్లీ ఔన్నత్యాన్ని నిలబెట్టాలి. ప్రధానంగా కాలుష్యం నిలువరించడంతో పాటు, యమునా కాలుష్యాన్ని కూడా నిలువరించాలి. అలాగే ట్రాఫిక్ సమస్య కూడా తీవ్రంగా మారింది. ఢిల్లీకి వలసలు పెరగడమే ఇందుకు కారణం. ఈ సమస్యలపై డబుల్ ఇంజన్ సర్కార్ గట్టిగా కృషిచేయకపోతే ప్రజలు ఇకముందు బిజెపిని నమ్మరు. పలుమార్లు సుప్రీంకోర్టు హెచ్చరికలు చేసినా పట్టించుకోవడం లేదు. ఇది దారుణం కాక మరోటి కాదు. పంజాబ్, హర్యానాల్లో పంటలను తగులబెట్టే ప్రక్రియను సత్వరం నిలుపుదల చేయాలి. దీపావళి పటాకుల మోత తరవాత దేశ రాజధాని నగరం ఢిల్లీలో వాయు కాలుష్యం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరడం తీవ్ర ఆందోళనకరంగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పండగపూట టపాసులు కాల్చనీయకుండా ఆప్ ప్రభుత్వం హిందువులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందంటూ ఆరోపించిన బిజెపి నేతలు, అధికారంలోకి వచ్చిన తరువాత కూడా అదే విధంగా వ్యవహరించారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత కూడా దీపావళిని దీపాలతో సరిపెడితే ఎలా అని బాహాటంగానే ప్రశ్నించారు. కేంద్రంతో పాటు, ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన ఈ వైఖరితో గ్రీన్‌క్రాకర్స్ అమ్మకాలకు సుప్రీంకోర్టు అనుమతిని ఇచ్చింది. గత ఏడాది ఆప్ ప్రభుత్వం దీపావళికి కొద్దిరోజుల ముందు అన్ని



రకాల బాణాసంచా విక్రయాల పై నిషేధం విధించినా, ఆ నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరిగిందంటూ సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వాతావరణాన్ని కలుషితం చేయమని ఏ మతమూ చెప్పదని, ప్రాథమిక హక్కు అయిన ఆరోగ్యాన్ని ఎటువంటి పరిస్థితుల్లోనూ ప్రభుత్వాలు కాపాడి తీరాలని అప్పట్లో స్పష్టం చేసిన అత్యున్నత న్యాయస్థానం తాజాగా దానినుండి వైదొలగడం గమనార్హం. సుప్రీంకోర్టు గ్రీన్ క్రాకర్స్‌కే అనుమతి ఇచ్చినప్పటికీ ఆ పేరుతో అన్ని రకాల బాణాసంచా ఢిల్లీ నగరంలోకి ప్రవేశించింది. నిజానికి, దీపావళికి ముందే ఈ ఏడాది దేశ రాజధానిలో వాయు కాలుష్యం తీవ్రంగా నమోదైంది. అయినా, అత్యున్నత న్యాయస్థానం ముందు జరిగిన విచారణలో ఢిల్లీలోని బిజెపి ప్రభుత్వంతో పాటు, కేంద్ర ప్రభుత్వం కూడా ఢిల్లీలో టపాసుల అమ్మకాల మీద నిషేధాన్ని ఎత్తివేయించేందుకు శక్తివంచన లేకుండా పాటుపడ్డాయి. కొన్ని పరిమిత గంటల్లోనే బాణాసంచా కాల్చడానికి అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన అనుమతి సైతం ఆచరణలో అమలు కాలేదు. ఇప్పుడు పరిస్థితులు చేయిదాటే ప్రమాదం కనపడుతుండటంతో సాక్షాత్తు ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సాతో పాటు ప్రభుత్వంలోని మరికొందరు పంజాబ్ రైతులను గడ్డి తగలపెట్టేలా ఆప్ నేతలు ఒత్తిడి చేశారని, దాని ఫలితంగానే ఢిల్లీలో ఈ పరిస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానించారు. ఇది పూర్తిగా బాధ్యతారహిత ప్రకటనగానే చూడాలి. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అత్యంత సున్నితమైన అంశాలను కూడా ఇలా వాడుకోవడం దారుణం. ఢిల్లీ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా శాశ్వత ప్రాతిపదికన సమగ్ర చర్యలు చేపట్టాలి. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలి. కాలుష్య నియంత్రణ చట్టాలను కఠినంగా అమలు చేయాలి. లేని పక్షంలో దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య రాజధానిగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. ఇకపోతే కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి విడుదల చేసిన నివేదిక ప్రకారం కాలుష్య కారక సూక్ష్మ కణాల స్థాయి పిఎం 2.5 గడిచిన ఐదేళ్ల కాలంలోనే అత్యధికంగా నమోదైంది. దీపావళి తరువాత 24 గంటల్లో సగటు పిఎం2.5 సాంద్రత ఒక క్యూబిక్ మీటర్‌కు 488 మైక్రో గ్రాములకు చేరింది. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన భద్రతా పరిమితికి దాదాపు 60 రెట్లు అధికం కావడం గమనార్హం. దీంతో ఢిల్లీ నగరమంతా ఒక రకమైన భయానక వాతావరణం నెలకొంది. విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. అనేక ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు మూతపడగా అత్యవసర మైన పనులుంటేనే ఇళ్ల నుండి బయటకు రావాలని ఢిల్లీ ప్రభుత్వం ప్రకటించడంతో పరిస్థితి తీవ్రత ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అనివార్య పరిస్థితుల్లో జాతీయ రాజధాని పరిధిలోని ఢిల్లీ నగరమంతా గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ నిబంధనలను అమలులోకి తీసుకువచ్చి సెంట్రల్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ రంగంలోకి దింపాల్సి వచ్చింది. అదే సమయంలో పెద్ద సంఖ్యలో ఢిల్లీ ప్రజానీకం శ్వాసకోస సమస్యలతో ఆసుపత్రుల ముందు బారులు తీరుతున్నారు. వీరిలో వృద్ధులు, పసిపిల్లలు ఎక్కువగా ఉన్నారంటూ వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. సిపిసిబి తాజాగా చేసిన విశ్లేషణ ప్రకారం దీపావళి తరువాత సగటు పిఎం2.5 స్థాయి ప్రతి ఏడాది పెరుగుతూనే ఉంది. అయితే, గత ఐదేళ్ళ కాలంలో ఈ స్థాయిలో పెరుగుదల లేదు. రాజకీయాలను పక్కన ప ఎట్టి సమస్యలను అధిగమించే ప్రయత్నాలు ఇప్పటికైనా చేయాలి. దేశ రాజధాని కాలుష్యం నుంచి బయటపడేలా చేయాలి. రాజకీయాలకు ఇక కాలం చెల్లిందని పాలకులు, ప్రతిపక్షాలు గుర్తించి ఉమ్మడిగా కాలుష్య నివారణకు పాటుపడాలి.

# చిత్తశుద్ధితోనే గాజాలో శాంతి

- పరస్పర విశ్వాసం కూడా ముఖ్యం

**గాజా,అక్టోబర్23:** కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చి పది రోజులు గడిచినా తమ జీవితాల్లో చెప్పుకోదగ్గ మార్పులేమీ కనిపించడం లేదని అటు పాలస్తీనియన్లు, ఇటు ఇజ్రాయిల్స్ వాపోతున్నారు. ఇజ్రాయిల్ బలగాలు చెదురుమదురుగా కాల్పులు జరుపుతునే వున్నాయని, ఆహార ట్రక్కులు రాకుండా అడ్డుకుంటునే వున్నాయని, దాంతో తమకు పాట్లు తప్పడం లేదని వారు పేర్కొంటున్నారు. గాజాలోకి ప్రవేశించేందుకు ఆరు వేలకు పైగా ట్రక్కులు వేచి వున్నాయని యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎ తెలిపింది. ఇదిలావుండగా, దాడుల సమయంలో శిధిలాల గుట్టల కింద చిక్కుకునిపోయి మరణించిన తమ వారి మృతదేహాలను వెలికి తీయడం రోజురోజుకు సవాలుగా మారుతోంది. ఇంకా వేలాది మృతదేహాలు అక్కడే వున్నాయని గాజా పౌర రక్షణ దళ సభ్యులు తెలిపారు. పరిమితమైన పరికరాలు వుండడంతో పని సాగడం లేదని చెప్పారు. హమాస్ తన వద్ద గల మరో ఇద్దరు బందీల మృతదేహాలను ఇజ్రాయిల్‌కు గత రాత్రి అప్పగించింది. వీరిలో ఒకరు సైనికుడు కాగా, మరొకరు సామాన్య పౌరుడు. మరోవైపు ఇజ్రాయిల్ కూడా మరో 30మంది పాలస్తీనియన్ల మృతదేహాలను



అప్పగించింది. వారి శరీరాలపై వేధించిన, కొట్టిన గుర్తులు కనిపిస్తున్నాయని గాజా ఆరోగ్యశాఖ వర్గాలు తెలిపాయి. కళ్లకు గంతలు కట్టేసి, చేతులకు సంకెళ్లు వేసి కూడా వున్నాయని పేర్కొన్నారు. గాజాలో టుఫా ప్రాంతంలో ఇజ్రాయిల్ బలగాలు జరిపిన కాల్పుల్లో ఒకరు మరణించారు. ఇదిలావుంటే కాల్పుల విరమణ ఒప్పందాన్ని సజావుగా అమలు చేయడం అంత సులభం కాదని అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందాన్ని ఇజ్రాయిల్ నిలబెట్టుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హమాస్ ఆయుధాలన్నింటినీ అప్పగించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. ఇకపోతే ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడి, నాజీ పాలన తర్వాత జరిగిన అతి పెద్ద మానవ ఊచకోతగా చూడాలి. ఈ దాడి ప్రధానంగా జరిగింది మిలిటరీ మీద కాదు. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం చనిపోయిన వారిలో సుమారు 850మంది పౌరులు ఉండగా 350మంది మిలిటరీ పోలీసులు ఉన్నారు. ఈ దాడిలో సేఫ్ హౌస్‌లో దాక్కోడానికి ప్రయత్నించిన సాధారణ పౌరులను, వారు పిల్లలా, వృద్ధులా అన్నదానితో సంబంధం లేకుండా మంటల్లో తగలబెట్టారని ఐక్యరాజ్యసమితి నిర్ధారించింది. లూటీలు జరిగాయని, తలలు నరికివేయడం కూడా జరిగిందని ఆ నివేదిక తేల్చిచెప్పింది. అంతేగాక సెక్సువల్ వయెలెన్స్ మీద ఐరాస సెక్రెటరీ జనరల్ జరిపిన ప్రత్యేక పరిశోధనలో కిబ్బుట్జ్ ప్రాంతంలో రేప్‌లు, గ్యాంగ్ రేప్‌లు జరిగాయని తేలింది. ఎన్నోచోట్ల స్త్రీల అర్ధనగ్న, నగ్న దేహాలు పడివున్నాయని, మర్మాంగాల ఛేదనం జరిగిందని ఆ ఐరాస బృందం కనుగొన్నది. ఈ బృందం సుమారు 5000 ఫొటోలు, 50 గంటల నిడివి ఉన్న ట్రాఫిక్ కెమెరాలతో సహా అన్ని రకాల ఆడియో, వీడియో ఫైళ్లనూ పరిశీలించి, ప్రత్యక్ష సాక్షులను విచారించి ఈ నివేదికను రూపొందించింది. మొత్తంగా ఇప్పుడు ట్రంప్ ఆదేశాలతో శాంతి ఒప్పందం కుదిరినా హమాస్ దీనికి ఎంతవరకు కట్టుబడి ఉంటుందన్నది అనుమానమే.



# రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి చరమగీతం పడేనా..

- రష్యాపై ఒత్తిడి పెంచే యత్నంలో ట్రంప్
- చమురు సంస్థలపై నిషేధంతో చర్యలు

**వాషింగ్టన్,అక్టోబర్23:** రష్యా అధ్యక్షుడు పుతిన్ , ట్రంప్‌ల భేటీ వాయిదా పడిన నేపథ్యంలో అనేక వార్తలు ప్రచారంలోకి వస్తున్నాయి. అలాగే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగించే విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా తాజాగా రష్యాకు చెందిన రెండు అతిపెద్ద చమురు సంస్థలపై ఆయన ఆంక్షలు విధించారు. రష్యాపై ఒత్తిడి పెంచడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. యూఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫారిన్ అసెట్స్ కంట్రోల్ ఆఫీస్ ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించడమే కాకుండా శాంతి పక్రియపై రష్యాకు నిబద్ధత లేకపోవడం వల్లే ఈ ఆంక్షలు విధించినట్లు తెలిపింది. తమ నిర్ణయం ఆ దేశ చమురు రంగంపై ఒత్తిడి పెంచుతుందని, దీనివల్ల రష్యా ఆర్థికవ్యవస్థపై కూడా ప్రభావం పడుతుందని వ్యాఖ్యానించింది. శాశ్వత శాంతి పూర్తిగా రష్యా చర్చలు జరపడానికి రావడంపై ఆధారపడి ఉందని వెల్లడించింది. ట్రంప్ మాట్లాడుతూ.. ఇవి అపారమైన ఆంక్షలన్నారు. అయితే, ఇవి ఎక్కువకాలం ఉండవని, ఈలోపు యుద్ధ సమస్య పరిష్కారమవుతుందని వ్యాఖ్యానించారు. ఈ చర్యకు ఇదే సరైన సమయం అని తాను భావిస్తున్నట్లు కూడా తెలిపారు. ఈ ఆంక్షలతో యుద్ధం కారణంగా జరుగుతున్న హత్యలను ఆపడంతో పాటు తక్షణ కాల్పుల విరమణకు సమయం ఆసన్నమైందని ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ పేర్కొన్నారు. అమెరికా మిత్ర దేశాలు తమతో కలవాలని, ఆంక్షలకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ట్రెజరీ ప్రకారం.. ఈ చర్య రష్యా తన సైనిక కార్యకలాపాలకు నిధులు సమకూర్చే సామర్థ్యం తగ్గుతుంది. దీంతో పాటు దాని చమురు ఆధారిత ఆర్థిక వ్యవస్థ బలహీన పడుతుంది. ఇక, ఈయూ కూడా రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకు గాను 19 ఆంక్షల ప్యాకేజీకి ఆమోదం తెలిపింది. రష్యా ఎల్‌ఎన్‌జీపై నిషేధం విధించడం కూడా ఇందులో ఉంది. ఇదిలాఉండగా.. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేసే విషయంపై ట్రంప్ మరోసారి మాట్లాడారు. ఈ ఏడాది చివరి నాటికి భారత్ రష్యా నుంచి చమురు దిగుమతులను భారీగా తగ్గిస్తుందన్నారు.

# కార్తీక మాసం ప్రారంభం

- విశేషంగా శివకేశవ పూజలు
- వ్రతాలు నోములకు ప్రత్యేకం

**తిరుమల,అక్టోబర్23:** హిందువులు ఎంతో పవిత్రంగా భావించే కార్తీకమాసం అక్టోబర్ 22 బుధవారం నుంచి ప్రారంభమైంది. ఈ మాసంలో వ్రతాలు, నోములకు ప్రత్యేక ప్రాధన్యం ఉంది. కార్తీక మాసం తదుపరి వచ్చే అమావాస్య వరకు అంటే నవంబర్ 20 వరకు కొనసాగుతుంది. శివకేశవులకు అత్యంత ప్రీతి పాత్రంగా ఈ మాసాన్ని చెబుతారు. ఎంతో పవిత్రమైన కార్తీకమాసంలో పండుగులకు కూడా విశేష స్థానం ఉంది. కార్తీకమాసంలో సూర్యోదయానికి ముందే నదీస్నానం చేసి శివకేశవ పూజలు చేస్తారు. ఈ మాసంలో శివుడికి దీపారాధన చేసి పూజలు చేసిన వారికి విశేషమైన పుణ్యం లభిస్తుందని.. తద్వారా ఈతి బాధలు తొలగిపోతాయని విశ్వాసం. అందుకే చాలా మంది శివ భక్తులు సాయంత్రం వేళ గుడిలో దీపారాధన చేస్తారు. ఇలా చేయడం వల్ల జన్మజన్మల పాపాలు తొలగిపోతాయని పండితులు చెబుతున్నారు. కార్తీకమాసంలో



పండుగల వివరాలు ఇలా ఉన్నాయి. అక్టోబర్25 శుక్రవారం నాగుల చవితితో పాటు ..మాసిక వినాయక చతుర్థి వ్రతం ఆచరిస్తారు. మరుసటి రోజును లాభ పంచమిగా ఆచరిస్తారు. ఇకపోతే అక్టోబర్27 న తొలి కార్తీక సోమవార , స్కంద షష్ఠి, ఛత్ పూజ నిర్వహిస్తారు. 29న బుధ అష్టమి వ్రతం, 30న గోపాష్టమి, మాసిక్ దుర్గా అష్టమిగా భావిస్తారు. 31న అక్షయ నవమి, జగద్ధాత్రి పూజ చేపడతారు. నవంబర్ 1శనివారం ప్రబోధిని ఏకాదశి, కంస వధ, భీష్మ పంచకంగా ఆచరిస్తారు. నవంబర్ 2 ఆదివారం తులసీ వివాహం, వైష్ణవ దేవుత్థాన ఏకాదశి, యోగేశ్వర ద్వాదశిగాను 3న కార్తీక సోమ ప్రదోష వ్రతం, వైకుంఠ ,విశ్వేశ్వర వ్రతం,చతుర్దశి పూజలు నిర్వహిస్తారు. నవంబర్4న మణికర్ణిక స్నానం, నవంబర్5 కార్తీక పూర్ణిమ,దేవ్ దీపావళి, భీష్మపంచకం ముగింపు, గురునానక్ జయంతి,పుష్కర స్నానం ఆచరిస్తారు. నవంబర్ 8 : సంకష్టహర చతుర్థి, సౌభాగ్య సుందరి తీజ్ నవంబర్ 10: కార్తీక సోమవారం కానుంది. 17న కార్తీక సోమవారం ప్రదోష వ్రతం చేపడతారు. నవంబర్ 20తో కార్తీక మాసం ముగుస్తుంది.

# వన్డేలకు రిటైర్మెంట్‌పై విరాట్ హింట్ ఇచ్చాడా



ఆస్ట్రేలియా పర్యటనలో రన్ మిషన్ విరాట్ కోహ్లీ పరుగులు చేసేందుకు ఇబ్బందిపడుతున్నారు. ఇప్పటి వరకు ఆడిన రెండు మ్యాచుల్లోనూ పరుగులు చేయకుండానే అవుటయ్యాడు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ తర్వాత తొలిసారిగా మళ్లీ అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లోకి తిరిగి వచ్చిన కోహ్లీ.. మూడు వన్డేల సిరీస్‌లోని తొలి రెండు మ్యాచుల్లో విఫలమయ్యాడు. అడిలైడ్‌లో జరిగిన వన్డేలో కోహ్లీ అవుట్ అయ్యాక పెవిలియన్‌కు తిరిగి వస్తున్న సమయంలో ప్రేక్షకులకు అభిమానం చేశాడు. దాంతో కోహ్లీ వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించబోతున్నాడనే చర్చ మొదలైంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఇదే అంశంపై చర్చ సాగుతున్నది.వాస్తవానికి 2027లో జరిగే ఐసీసీ వరల్డ్ కప్ వరకు వన్డే క్రికెట్‌లో కొనసాగాలని విరాట్ భావిస్తున్నాడు. అయితే, ఆస్ట్రేలియాతో జరిగిన రెండు వన్డేల్లోనూ ఖాతా తెరవకుండానే అవుటయ్యాడు. తన వన్డే కెరీర్‌లో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో కోహ్లీ డకౌట్ అవడం ఇదే తొలిసారి. అడిలైడ్ కోహ్లీ రికార్డు బాగుంది. అయితే, ఈ సారి మాత్రం భారీ ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు వచ్చిన టీమిండియా పవర్ ప్లేలో రెండు వికెట్లు కోల్పోయింది. జేవియర్ బార్ట్‌లెట్ తన రెండో ఓవర్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను.. ఆ తర్వాత కోహ్లీని పెవిలియన్‌కు పంపాడు. బార్ట్‌లెట్ అప్పీల్ చేయగా.. అంపైర్ కోహ్లీని అవుట్‌గా ప్రకటించారు.విరాట్ డీఆర్ఎస్‌కు వెళ్లాలని భావించగా.. మరో ఎండ్‌లో ఉన్న రోహిత్ డీఆర్ఎస్ వద్దని చెప్పాడు. రోహిత్ సలహా మేరకు విరాట్ పెవిలియన్ వైపు కదిలాడు. దాంతో అభిమానులు అభిమానులు నిరాశకు గురయ్యారు. అయితే, డ్రెస్సింగ్ రూమ్‌కు తిరిగి వస్తున్న సమయంలో చేయి ఊపుతూ ప్రేక్షకుల శుభాకాంక్షలు స్వీకరించిన విధానం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియో కోహ్లీ అవుట్ అయిన తర్వాత పెవిలియన్‌కు వచ్చే సమయంలో చేయి పైకెత్తి ప్రేక్షకులకు అభివాదం చేశాడు. దాంతో పలువురు కోహ్లీ రిటైర్మెంట్‌కు ముడిపెడుతున్నారు. రిటైర్మెంట్ గురించి హింట్ ఇచ్చాడంటూ సోషల్ మీడియాలో తెగ వైరల్ చేస్తున్నారు. విరాట్ ఇప్పటికే టీ20 క్రికెట్‌తో పాటు టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం వన్డేల్లో కొనసాగుతున్నాడు.

# 26 వేల మార్క్ దాటిన నిఫ్టీ సూచీలకు భారీ లాభాలు



అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు దేశీయ సూచీల్లో జోష్ నింపాయి. భారత్–అమెరికా మధ్య ట్రేడ్ డీల్ కుదిరే సూచనలు, భారత్ ఎగుమతులపై అమెరికాలో సుంకాలు 50 నుంచి 15 శాతానికి దిగి వస్తాయనే అంచనాలు మదుపర్లలో విశ్వాసాన్ని పెంచాయి. దీంతో గురువారం దేశీయ సూచీలు భారీ లాభాలతో ప్రారంభమయ్యాయి. దాదాపు అన్ని రంగాలు లాభాల్లోనే కొనసాగుతున్నాయి. ముఖ్యంగా హెవీ వెయిట్ షేర్లలో కొనుగోళ్లు సూచీలను పరుగులు పెట్టిస్తున్నాయి. దీంతో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో కదలాడుతన్నాయి. గత సెషన్ ముగింపు (84, 426)తో పోల్చుకుంటే గురువారం ఉదయం 600 పాయింట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత కూడా అదే జోష్‌ను కొనసాగిస్తోంది. ప్రస్తుతం ఉదయం 10:20 గంటల సమయంలో సెన్సెక్స్ 750 పాయింట్ల లాభంతో 85, 176 వద్ద కొనసాగుతోంది. 85 వేల మార్క్‌ను దాటేసింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 212 పాయింట్ల లాభంతో 26, 080 వద్ద కొనసాగుతోంది. 26 వేల మార్క్‌కు పైన చలిస్తోంది సెన్సెక్స్‌లో భారత్ ఫోర్జ్, ఇన్ఫోసిస్, సోనా బీఎల్‌డబ్ల్యూ, ఎంఫసిస్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి . మనప్పురం ఫైనాన్స్, ఎన్ఎమ్‌డీసీ, డిక్సన్ టెక్నాలజీస్, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ మొదలైన షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 379 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 518 పాయింట్ల లాభంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 87.89గా ఉంది.

# వన్డేల్లో రోహిత్ శర్మ 59వ హాఫ్ సెంచరీ



అడిలైడ్ : ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో వన్డేలో ఓపెనర్ రోహిత్ శర్మ హాఫ్ సెంచరీ చేశాడు. అడిలైడ్ పిచ్‌పై అతి కష్టంగా పరుగులు రాబడుతున్నాడు. వన్డేల్లో రోహిత్ శర్మకు ఇది 59వ అర్ధ శతకం కావడం విశేషం. రోహిత్ హాఫ్ సెంచరీలో నాలుగు ఫోర్లు, రెండు సిక్సర్లు ఉన్నాయి. మూడో వికెట్లకు శ్రేయాస్ అయ్యర్‌తో కలిసి కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. పెర్త్‌లో జరిగిన తొలి వన్డేలో కేవలం 8 రన్స్‌కే నిష్క్రమించిన రోహిత్.. అడిలైడ్ పిచ్‌పై నిలదొక్కుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించాడు. ఆరంభంలో ఆసీస్ బౌలర్లు తన స్పీడ్ బంతులతో వణుకుపుట్టించినా.. రోహిత్ మాత్రం నిలకడగా స్కోరు బోర్డును పరుగెత్తించాడు. భారీ ఇన్నింగ్స్ దిశగా రోహిత్ తన బ్యాటింగ్ కొనసాగిస్తున్నాడు. తాజా సమాచారం ప్రకారం ఫస్ట్ బ్యాటింగ్ చేస్తున్న ఇండియా.. 25 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 106 రన్స్ చేసింది. రోహిత్ 56, శ్రేయాస్ 39 రన్స్‌తో క్రీజ్‌లో ఉన్నారు.

# పండుగ సీజన్‌లో ఎక్కువ ఫోన్లు అమ్మింది ఈ కంపెనీయే



ఈ ఏడాది జులై–సెప్టెంబర్ మధ్య భారత్ స్మార్ట్‌ఫోన్ మార్కెట్ స్వల్పంగా వృద్ధిని నమోదు చేసింది. ఓమ్డియా నివేదిక ప్రకారం.. ఈ త్రైమాసికంలో స్మార్ట్‌ఫోన్స్ షిప్‌మెంట్స్ 3శాతం పెరిగి 48.4 మిలియన్ యూనిట్లకు చేరుకున్నాయి. వీవో 9.7 మిలియన్ యూనిట్ల అమ్మకాలతో అగ్రస్థానంలో నిలిచింది. 20శాతం మార్కెట్ వాటాను సొంతం చేసుకుంది. ఆ తర్వాత శామ్‌సంగ్ 6.8 మిలియన్ యూనిట్లతో (14శాతం), షియోమి, ఒప్పో ఒక్కొక్కటి 6.5 మిలియన్ యూనిట్లతో ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఇక ప్రముఖ టెక్ దిగ్గజం ఆపిల్ 4.9 మిలియన్ యూనిట్లతో ఐదోస్థానంలో ఉంది. భారత్‌లో త్రైమాసిక అమ్మకాలను 10శాతం వాటా సొంతం చేసుకున్నది. చిన్న నగరాల్లో ఆపిల్ స్మార్ట్‌ఫోన్ల అమ్మకాలు గణనీయమైన పెరిగాయని నివేదిక పేర్కొంది. పాత ఐఫోన్ మోడళ్లపై ఆఫర్లు, డిస్కౌంట్‌లు వినియోగదారులు కొత్తవి ఫోన్లు కొనుగోలు చేసేలా ప్రోత్సహించాయని నివేదిక చెప్పింది.పండుగ సీజన్‌కు ముందు కంపెనీలు మార్కెట్లోకి పెద్ద ఎత్తున కొత్త స్టాక్‌ను పంపాయి, క్యాష్ రివార్డ్, గోల్డ్ కాయిన్స్, బైక్‌లు, ట్రిప్‌ల పేరుతో రిటైలర్లు ఆఫర్స్ ప్రకటించడంతో అమ్మకాలు పెరిగాయి. జీరో డౌన్ పేమెంట్స్, ఈఎంఐలు, బండిల్డ్ ఆఫర్లు వంటి స్కీమ్స్‌తో కస్టమర్లను రిటైలర్లు ఆకర్షించారు. అయితే, ద్రవ్యోల్బణం, ఉద్యోగ అనిశ్చితి కారణంగా పట్టణ వినియోగదారులు ఇప్పటికీ తమ ఫోన్లను అప్‌గ్రేడ్ చేయడం వాయితా వేసుకున్నట్లుగా నిపుణులు పేర్కొంటున్నారు. ఇది వచ్చే త్రైమాసికంలో ఇన్వెంటరీ పెరుగుదలకు దారితీసే అవకాశం ఉందని అంచనా వేశారు. గ్రామీణ డిమాండ్ ప్రస్తుతం స్థిరంగా ఉందని, పట్టణ ప్రాంతంలో మందగమనాన్ని భర్తీ చేయడం లేదని పేర్కొన్నారు. రికవరీ బలహీనంగా ఉండడం, ఆర్థిక పరిస్థితులపై ఆధారపడి ఉండటంతో ఈ ఏడాదిలో భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్ స్వల్పంగా తగ్గుదలను నమోదు చేయొచ్చని ఓమ్డియా అంచనా వేసింది.

# రెండో వన్డేలోనూ భారత్ ఓటమి



అడిలైడ్ వేదికగా గురువారం) భారత్‌తో జరిగిన రెండో వన్డేలో 2 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా విజయం సాధించింది. 46.2 ఓవర్లకు 8 వికెట్లు కోల్పోయిన ఆస్ట్రేలియా 265 పరుగులు చేసి ఘన విజయం సాధిం చింది. మాథ్యూ షార్ట్(74), కూపర్ కోనోలీ(61ల), మిచెల్ ఓవెన్(36) లు ఆసీస్ గెలుపులో కీలక పాత్ర పోషించారు. ఇక భారత్ బౌలర్లలో హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్, అర్ష్ దీప్ సింగ్ తలో రెండు వికెట్లు తీశారు. సిరాజ్, అక్షర్ పటేల్ చెరో వికెట్ పడగొట్టారు. టాస్ ఓడి.. తొలుత బ్యాటింగ్ కు దిగిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 264 పరుగులు చేసింది.టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 264 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో రోహిత్ శర్మ (73), శ్రేయస్ అయ్యర్ (61) అర్ధ శతకాలు చేయగా.. అక్షర్ పటేల్ (44) రాణించాడు. శుభ్‌మన్ గిల్ (9), కేఎల్ రాహుల్ (11) విఫలం కాగా.. విరాట్ కోహ్లీవరుసగా రెండో మ్యాచ్‌లో డకౌట్ అయ్యాడు. వాషింగ్టన్ సుందర్ (12), నితీశ్ రెడ్డి (8) రాణించలేకపోయారు. గిల్, కోహ్లీ ఒకే ఓవర్లో ఔటవడంతో భారత్ 17 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో రోహిత్, శ్రేయస్ మూడో వికెట్‌కు 118 పరుగుల భాగస్వామ్యం (136 బంతుల్లో) నెలకొల్పి జట్టును ఆదుకున్నారు. చివర్లో టెయిలెండర్లు హర్షిత్ రాణా (24ల), అర్ష్‌దీప్ సింగ్ (13) మెరవడంతో భారత్ 264 పరుగులు చేసింది. ఇక మూడు వన్డేల సిరీస్ లో ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే భారత్ సిరీస‌కోల్పోయింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి వన్డేలో భారత్ ఓడిన సంగతి తెలిసిందే. ఇక చివరి మ్యాచ్ అక్టోబర్ 25(శనివారం) జరగనుంది

# ఉద్యోగాల్లో ఏఐకే పెద్దపీట



న్యూఢిల్లీ: దేశంలో ఉద్యోగ నియామకా ల ముఖచిత్రం మారిపోతోంది. ఏ రంగానికి చెందిన కంపెనీ అయినా నూతన నియామకాల విషయంలో అభ్యర్థికి కృత్రిమ మేధ (ఏఐ) నైపుణ్యాల్లో పట్టు ఉందా, లేదా అని చూస్తున్నట్టు ప్రపంచవ్యాప్తంగా కంపెనీలకు నియామకాల సేవలందించే 'ఇండీడ్' తాజా నివేదికలో తెలిపింది. ఈ సంస్థ నివేదిక ప్రకారం గత నెల దేశీయ కంపెనీలు ప్రకటించిన ఉద్యోగాల్లో 11.7% ఉద్యోగాలకు ఏఐ నైపుణ్యాలు కావాలని కోరాయి. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 3.5% ఎక్కువ. ఈ ఏడాది జూన్‌తో పోల్చినా ఇది 1.1% ఎక్కువ. సింగపూర్ తర్వాత భారతీయ కంపెనీలే కొత్త ఉద్యోగుల్లో ఏఐ నైపుణ్యాలను ఎక్కువగా చూస్తున్నట్టు ఇండీడ్ సంస్థ ఆసియా–పసిఫిక్ ప్రాంత సీనియర్ ఆర్థికవేత్త కాలమ్ పికరింగ్ చెప్పారు.టెక్‌లోనే ఎక్కువ: ఉద్యోగుల్లో ఏఐ నైపుణ్యాలు కోరుతున్న కంపెనీల్లో టెక్ కంపెనీలు అగ్రస్థానంలో ఉన్నాయి. డేటా అండ్ అనలిటిక్స్ ఉద్యోగుల కోసం చూస్తున్న కంపెనీల్లో 39% కంపెనీలు ఏఐ నైపుణ్యాలు అడుగుతున్నాయి. సాఫ్ట్‌వేర్ అభి వృద్ధి (23%), బీమా (18%), శాస్త్రీయ పరిశోధన (17%) కంపెనీలు తర్వాతి స్థానాల్లో ఉన్నట్టు ఆ నివేదిక తెలిపింది.ఉద్యోగాలకు ముప్పే: మస్క్‌టెక్ బిలియనీర్ ఎలాన్ మస్క్ ఉద్యోగాల్లో ఏఐ ప్రభావంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఏఐ, రోబోలు భవిష్యత్‌లో మనుషులు చేసే అన్ని ఉద్యోగాలను చేస్తాయన్నారు. అపుడు పనీ పాట లేని వ్యక్తులు కూరగాయలు పెంచుకుంటూ కాలక్షేపం చేయవచ్చంటూ సోషల్ మీడియా యాప్ 'ఎక్స్,' పోస్టులో వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. టీసీఎస్, యాక్సెంచర్ వంటి ఐటీ దిగ్గజాలు వేల మంది ఉద్యోగులకు తీసి వేస్తున్న సమయంలో మస్క్ పెట్టిన ఈ పోస్టు ఐటీ ఉద్యోగులను మరింత భయపెడుతోంది.

# దక్షిణాఫ్రికాతో సిరీస్



పాకిస్తాన్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజం తిరిగి జాతీయ టీ20 జట్టులో చోటు సంపాదించాడు. గతేడాది డిసెంబర్‌లో దక్షిణాఫ్రికా పర్యటన తర్వాత బాబర్‌ను టీ20 జట్టులోకి తీసుకోలేదు. ఆసియా కప్‌లో పాక్ ఘోర వైఫల్యం తర్వాత సెలెక్టర్లు బాబార్ వైపు మొగ్గు చూపారు. అయితే, ఇటీవల వన్డే కెప్టెన్సీ నుంచి తప్పుకున్న వికెట్ కీపర్, బ్యాట్స్‌మన్ మహ్మద్ రిజ్వాన్‌కు మాత్రం టీ20 జట్టులో చోటు దక్కలేదు. త్వరలోనే టీ20 ప్రపంచకప్ జరుగనున్న విషయం తెలిసిందే. క్రమంలో బాబర్‌కు పీసీబీ జట్టులోకి తీసుకుంది. దక్షిణాఫ్రికాతో జరగనున్న టీ20 సిరీస్, శ్రీలంక–జింబాబ్వేతో స్వదేశంలో జరగనున్న ముక్కోణపు సిరీస్ కోసం పాకిస్తాన్ జట్టును ప్రకటించింది.శ్రీలంక, దక్షిణాఫ్రికాతో స్వదేశంలో జరిగే సిరీస్‌కు కెప్టెన్‌గా సాహీన్ అఫ్రిది నాయకత్వంలో వన్డే జట్టును ప్రకటించింది. రెండు వన్డే సిరీస్‌లకు రిజ్వాన్‌ను వికెట్ కీపర్‌గా కొనసాగించారు. పాకిస్తాన్ మొదట దక్షిణాఫ్రికాతో మూడు టీ20లు ఆడుతుంది. ఆ తర్వాత వన్డే సిరీస్ ఆడుతుంది. ఆ తర్వాత శ్రీలంకతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో పాల్గొంటుంది. పాక్ వేదికగా టీ20 ముక్కోణపు సిరీస్ నుంచి ఆఫ్ఘనిస్తాన్ తప్పుకున్న విషయం తెలిసిందే. నవంబర్ 17 నుంచి మొదలయ్యే ఈ టోర్నీలో ఈ టీ20ల్లో సల్మాన్ ఆఘా స్థానంలో కెప్టెన్‌గా లెగ్ స్పిన్నర్ షాదాబ్ ఖాన్‌ను తీసుకునే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. అయితే, ఆసియా కప్‌లో పేలవమైన ప్రదర్శన నేపథ్యంలో సెలెక్టర్లు ఆఘానే కొనసాగించాలని నిర్ణయించారు. షాదాబ్‌ను టీ20 జట్టులోకి కూడా తీసుకోలేదు.పాక్ టీ20 జట్టు : సల్మాన్ అలీ ఆఘా (కెప్టెన్), అబ్దుల్ సమద్, అబ్రార్ అహ్మద్, బాబర్ అజామ్, ఫహీమ్ అష్రఫ్, హసన్ నవాజ్, మొహమ్మద్ నవాజ్, మొహమ్మద్ వసీం జూనియర్, మొహమ్మద్ సల్మాన్ మీర్జా, నసీమ్ షా, సాహిబ్జాదా ఫర్హాన్, సైమ్ అయూబ్, షాహీన్ షా అఫ్రిది, ఉస్మాన్ ఖాన్ (వికెట్ కీపర్), ఉస్మాన్ తారిక్.రిజర్వ్ ప్లేయర్స్ : ఫఖర్ జమాన్, హరిస్ రౌఫ్, సుఫియాన్ మోకిమ్.పాక్ వన్డే జట్టు : షాహీన్ షా అఫ్రిది (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, బాబర్ ఆజం, ఫహీమ్ అష్రఫ్, ఫైసల్ అక్రమ్, ఫఖర్ జమాన్, హారిస్ రవూఫ్, హసిబుల్లా, హసన్ నవాజ్, హుస్సేన్ తలత్, మహ్మద్ నవాజ్, మహ్మద్ రిజ్వాన్, వ రిజ్వాన్, మహ్మద్ సజీమ్, జిహ్మద్‌కేస్, అయూబ్, సల్మాన్ అలీ అఘా.

# ఆన్‌లైన్ మోసాలను అరికట్టేందుకు మెటా కొత్త సెక్యూరిటీ ఫీచర్



సోషల్ మీడియా కంపెనీ మెటా ఆన్‌లైన్ మోసాలు అరికట్టేందుకు చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా కొత్తగా సెక్యూరిటీ ఫీచర్స్‌తో పాటు అవెర్నెస్ టూల్స్‌ను ప్రారంభించింది. ప్రత్యేకంగా సైబర్ మోసాల బారి నుంచి వినియోగదారులను రక్షించడమే లక్ష్యంగా వీటిని తీసుకువచ్చింది. చూజర్లు ఇప్పుడు వాట్సాప్‌లో తెలియని వ్యక్తితో తమ స్క్రీన్‌ను షేర్ చేసిన సమయంలో వార్నింగ్ మెస్సేజ్ వస్తుందని మెటా కంపెనీ పేర్కొంది. చాలా మంది స్కామర్స్ బ్యాంక్ వివరాలు, ఓటీపీలు వంటి సున్నితమైన సమాచారాన్ని తస్కరిస్తారని కంపెనీ చెబుతున్నది. ఈ కొత్త టూల్ అనుమానాస్పద కార్యకలాపాల గురించి యూజర్లకు హెచ్చరికలు చేస్తుంది. మెసెంజర్‌లో ఏఐ ఆధారిత స్కామ్ డిటెక్షన్ సిస్టమ్ ప్రస్తుతం మెటా పరీక్షిస్తోంది. అనుమానాస్పద మెస్సేజ్‌లు వస్తే.. యూజర్‌ను హెచ్చరిస్తుంది.అవసరమైతే చాట్‌ను ఏఐ స్కానింగ్ కోసం పంపే అవకాశం ఉంటుంది. అదనంగా, పాస్‌కీస్ ఫీచర్‌ను ఫేస్‌బుక్, మెసెంజర్, వాట్సాప్‌లకు సైతం జోడించొచ్చు. దాంతో యూజర్ల ఫింగర్‌ప్రింట్, ఫేస్, పిన్ ఐడీలను భద్రంగా ఉంచుకోవచ్చు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలోని 'సెక్యూరిటీ చెకప్' ఫీచర్ ఇప్పుడు యూజర్ల తమ అకౌంట్ సెక్యూరిటీ సెట్టింగ్స్‌ను సమీక్షించుకోవడానికి అనుమతిస్తుంది మెటా పేర్కొంటున్నది. వాట్సాప్‌లో 'ప్రైవసీ చెకప్' యూజర్లు వారిని గ్రూప్‌లకు ఎవరు చేర్పించాలో నిర్ణయించడంలోనూ సహాయపడుతుంది. ఈ ఏడాది ప్రథమార్ధంలో మయన్మార్, లావోస్, కంబోడియా, యూఏఈ, ఫిలిప్పీన్స్ వంటి దేశాల నుంచి పనిచేస్తున్న ఎనిమిది మిలియన్లకుపైగా స్కామ్ అకౌంటర్లను బ్లాక్ చేసినట్లు మెటా వెల్లడించింది. కస్టమర్ సపోర్ట్ పేరుతో ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్న 21వేలకుపైగా ఫేక్ పేజీలు, అకౌంట్లను తొలగించామని చెప్పింది.

# 'కూలీ' సినిమాపై ఆమిర్ ఖాన్ నెగెటివ్ కామెంట్లు చేయలేదు



తలైవర్ రజనీకాంత్ నటించిన తాజా చిత్రం కూలీ. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ అతిథి పాత్రలో నటించిన విషయం తెలిసిందే. దాహా అనే డాన్ పాత్రలో మెరిశాడు ఆమిర్ ఖాన్. అయితే ఈ పాత్రపై సోషల్ మీడియాలో విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. ఆమిర్ పాత్రను ఇంకా బాగా డిజైన్ చేసి ఉంటే బాగుండేదని ఆమిర్ ఎందుకు ఈ పాత్రను ఒప్పుకున్నాడని కామెంట్లు వచ్చాయి. అయితే ఈ విమర్శలపై ఆమిర్ స్పందిస్తున్నట్లు ఒక వార్త బయటకు వచ్చింది.ఇందులో ఆమిర్ మాట్లాడుతూ.. తాను కూలీ సినిమాకు ఒప్పుకుని చాలా తప్పు చేశానని.. ఇది నా కెరీర్‌లో చేసిన అతిపెద్ద తప్పులలో ఒకటి అంటూ ఆమిర్ చెప్పినట్లు పలు వార్తలు వెల్లడయ్యాయి. అయితే తాజాగా ఈ విషయంపై క్లారిటీనిచ్చాడు తమిళ నటుడు విష్ణు విశాల్. విష్ణు విశాల్‌కి, ఆమిర్ ఖాన్‌కి మధ్య మంచి రిలేషన్ ఉన్న విషయం తెలిసిందే. ఆమిర్ అమ్మకి ఆరోగ్యం బాలేనప్పుడు చెన్నైకి తీసుకురాగా.. వారందరూ విష్ణు విశాల్ ఇంట్లోనే బస చేశారు. దీంతో అప్పుడే వీరిద్దరి మధ్య మంచి రిలేషన్ ఏర్పడింది.అయితే తాజాగా ఆమిర్ వ్యాఖ్యలపై విష్ణు స్పందిస్తూ.. కూలీ సినిమాపై ఆమిర్ ఎటువంటి నెగిటివ్ కామెంట్లు చేయలేదు. కావాలని ఎవరో ఇలాంటి ప్రచారం చేశారు. దీనిపై ఆమిర్ కూడా ప్రెస్ నోట్ కూడా విడుదల చేశారు. కేవలం రజనీకాంత్ మీద ప్రేమతోనే ఈ సినిమాను ఆమిర్ చేసినట్లు విష్ణు తెలిపాడు.

# రెబల్‌స్టార్ ప్రభాస్ బర్త్‌డే స్పెషల్ గిఫ్ట్






పాన్ ఇండియా స్టార్ రెబల్‌స్టార్ ప్రభాస్ (అక్టోబర్ 23) తన 46వ పుట్టినరోజును ఘనంగా జరుపుకుంటున్నారు. ప్రతి ఏడాది ప్రభాస్ బర్త్‌డే అంటే ఫ్యాన్స్‌కి పండగే. ఈసారి కూడా అభిమానులు ఎప్పటిలానే సినిమా అప్‌డేట్స్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఈ సందర్భంగా మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ అభిమానులకు పెద్ద సర్ప్రైజ్ ఇచ్చింది. దర్శకుడు హను రాఘవపూడితో ప్రభాస్ చేస్తున్న కొత్త చిత్రానికి 'ఫౌజీ (%ఖీబబయఱ%)' అనే టైటిల్‌ను అధికారికంగా ప్రకటించారు. కొద్ది సేపటి క్రితం మేకర్స్ అద్భుతమైన పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో ప్రభాస్ లుక్ పవర్‌ఫుల్‌గా, వింటేజ్ వారియర్ స్టైల్‌లో ఆకట్టుకుంటోంది.పోస్టర్‌పై ఉన్న క్యాప్షన్ చూస్తే.. "పద్మవ్యూహాన్ని జయించిన పార్థుడు (అర్జునుడు), పాండవ పక్షంలో నిలిచిన కర్ణుడు,గురువు లేకుండానే యుద్ధ కళలో నిపుణుడైన ఏకలవ్యుడు ..జన్మతః యోధుడు ఇతనే." అని రాసి ఉంది. ఈ మాటలతోనే మేకర్స్ ప్రభాస్ పాత్రలోని యోధ స్వభావం, దేశభక్తి, తిరుగుబాటు స్ఫూర్తి ఎలా ఉండబోతుందో క్లూస్ ఇచ్చారు. 'సీతారామం' వంటి క్లాసిక్ లవ్ స్టోరీని తెరకెక్కించిన హను రాఘవపూడి ఈసారి యాక్షన్, ఎమోషన్‌ల మిశ్రమంగా ఉన్న ఒక ఎపిక్ వార్ డ్రామాను సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. 'ఫౌజీ'లో ప్రభాస్ పాత్రలో గంభీరత, ధైర్యం, త్యాగం ఇవన్నీ ప్యాకేజీగా ఉండబోతున్నాయని అభిమానులు అంచనా వేస్తున్నారు.టైటిల్ పోస్టర్ విడుదలైన వెంటనే సోషల్ మీడియాలో మరియు ట్రెండింగ్‌లోకి వచ్చాయి. అభిమానులు "ఇది హనూ రాఘవపూడి విజువల్ మాస్టర్‌పీస్ అవుతుంది", "ఫౌజీ లుక్‌లో ప్రభాస్ ఫైరింగ్ లుక్‌లో కనిపిస్తున్నారు!" అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి, ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా విడుదలైన 'ఫౌజీ' టైటిల్ పోస్టర్ అభిమానుల అంచనాలను ఆకాశానికెత్తింది. హను రాఘవపూడి %–% ప్రభాస్ కాంబినేషన్‌లో మరో క్లాసిక్ బ్లాక్‌బస్టర్ పుట్టబోతోందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



# పాలరాతి శిల్పంలా మెరిసిన అందాల రమ్య

రీసెంట్ డేస్ లో బాగా పాపులర్ అయిన భామల్లో రమ్య పసుపులేటి ఒకరు. హుషారు సినిమాతో ఈ చిన్నది మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆతర్వాత కొన్ని సినిమాల్లో మెరిసింది. ఈమధ్య మెయిన్ హీరోయిన్ గా మారుతి నగర్ సుబ్రహ్మణ్యం అనే అనే సినిమాలో మెరిసింది. రీసెంట్ డేస్ లో బాగా పాపులర్ అయిన భామల్లో రమ్య పసుపులేటి ఒకరు. హుషారు సినిమాతో ఈ చిన్నది మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆతర్వాత కొన్ని సినిమాల్లో మెరిసింది. ఈమధ్య మెయిన్ హీరోయిన్ గా మారుతి నగర్ సుబ్రహ్మణ్యం అనే అనే సినిమాలో మెరిసింది. రీసెంట్ డేస్ లో బాగా పాపులర్ అయిన భామల్లో రమ్య పసుపులేటి ఒకరు. హుషారు సినిమాతో ఈ చిన్నది మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆతర్వాత కొన్ని సినిమాల్లో మెరిసింది. ఈమధ్య మెయిన్ హీరోయిన్ గా మారుతి నగర్ సుబ్రహ్మణ్యం అనే అనే సినిమాలో మెరిసింది. అందం, అభినయంతో ఈ చిన్నది కుర్రాళ్లను కట్టిపడేసింది. ఇక ఇప్పుడు ఏకంగా చిరంజీవి సినిమాలో నటించే ఛాన్స్ అందుకుంది. విశ్వంభర సినిమాలో రమ్య మెగాస్టార్ చెల్లెలిగా కనిపించనుందని టాక్ వినిపిస్తుంది.అందం, అభినయంతో ఈ చిన్నది కుర్రాళ్లను కట్టిపడేసింది. ఇక ఇప్పుడు ఏకంగా చిరంజీవి సినిమాలో నటించే ఛాన్స్ అందుకుంది. విశ్వంభర సినిమాలో రమ్య మెగాస్టార్ చెల్లెలిగా కనిపించనుందని టాక్ వినిపిస్తుంది.చేసింది తక్కువ సినిమాలే కానీ విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది ఈ బ్యూటీ.. రీసెంట్ గా ఓ బ్లాక్ బస్టర్ హిట్ కూడా అందుకుంది. ఒక్కసారి చూస్తే మళ్లీ మళ్లీ చూడాలనిపించే అందం ఆమె సొంతం.. ఇప్పటికే కుర్రాళ్ళ గుండెల్లో గూడు కట్టుకుంది ఈ చిన్నది.చేసింది తక్కువ సినిమాలే కానీ విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది ఈ బ్యూటీ.. రీసెంట్ గా ఓ బ్లాక్ బస్టర్ హిట్ కూడా అందుకుంది. ఒక్కసారి చూస్తే మళ్లీ మళ్లీ చూడాలనిపించే అందం ఆమె సొంతం.. ఇప్పటికే కుర్రాళ్ళ గుండెల్లో గూడు కట్టుకుంది ఈ చిన్నది.సోషల్ మీడియాతో విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. ఆతర్వాత సినిమాల్లో అవకాశాలు అందుకుంది. రమ్య పసుపులేటి హుషారు సినిమాతో హీరోయిన్ గా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. ఆతర్వాత వరుసగా అవకాశాలు అందుకుంటుంది.సోషల్ మీడియాతో విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. ఆతర్వాత సినిమాల్లో అవకాశాలు అందుకుంది. రమ్య పసుపులేటి హుషారు సినిమాతో హీరోయిన్ గా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. ఆతర్వాత వరుసగా అవకాశాలు అందుకుంటుంది.అందం అభినయం ఉన్న ఈ బ్యూటీ సోషల్ మీడియా ద్వారా వచ్చిన క్రేజ్ తో సినిమాల్లోకి అడుగుపెట్టింది.

# బీచ్‌లో అందాల బీభత్సం

ఇటీవల కాలంలో హీరోయిన్స్ సోషల్ మీడియాలో ఎక్కువగా యాక్టివ్ గా ఉంటున్న సంగతి తెలిసిందే. నిత్యం క్రేజీ ఫోటోషూట్లతో, గ్లామర్ ఫోజులతో మతిపోగొట్టేస్తున్నారు. వెండితెరపై అభినయంతో అల్లాడించిన తారలు.. నెట్టింట మాత్రం గ్లామర్ అరాచకం సృష్టిస్తున్నారు. తాజాగా ఓ టాలీవుడ్ హీరోయిన్ ఇప్పుడు బీచ్?లో అందాల బీభత్సం సృష్టిస్తుంది. ఇంతకీ ఆమె ఎవరంటే.ప్రస్తుతం సోషల్ మీడియాలో ఓ వయ్యారి షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. పైన ఫోటోలో బీచ్ లో బ్లాక్ డ్రెస్ లో అందాల బీభత్సం సృష్టిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ? తెలుగు, తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. తక్కువ సమయంలోనే తనదైన ముద్ర వేసింది.ప్రస్తుతం సోషల్ మీడియాలో ఓ వయ్యారి షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. పైన ఫోటోలో బీచ్ లో బ్లాక్ డ్రెస్ లో అందాల బీభత్సం సృష్టిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ? తెలుగు, తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. తక్కువ సమయంలోనే తనదైన ముద్ర వేసింది.ఆమె మరెవరో కాదండి. హీరోయిన్ మడొన్నా సెబాస్టియన్. నటనతోనే కాదు.. గ్లామర్ తో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. తాజాగా బీజ్ ఒడ్డున సేద తీరుతూ అందుకు సంబంధించిన ఫోటోలను షేర్ చేసింది. బ్లాక్ కలర్ అవుట్ ఫిట్ లో అందాలు ఆరబోస్తూ సముద్రుడికే చెమటలు పట్టించేలా అందాలతో హీటెక్కించేసింది ఈ ముద్దుగుమ్మ. ఆమె మరెవరో కాదండి. హీరోయిన్ మడొన్నా సెబాస్టియన్. నటనతోనే కాదు.. గ్లామర్ తో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. తాజాగా బీజ్ ఒడ్డున సేద తీరుతూ అందుకు సంబంధించిన ఫోటోలను షేర్ చేసింది. బ్లాక్ కలర్ అవుట్ ఫిట్ లో అందాలు ఆరబోస్తూ సముద్రుడికే చెమటలు పట్టించేలా అందాలతో హీటెక్కించేసింది ఈ ముద్దుగుమ్మ. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ సోషల్ మీడియాలో తెగ వైరలయ్యాయి. దీంతో ఈ బ్యూటీ అందం రోజు రోజుకీ పెరుగుతుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అంతేకాదు.. ఈ బ్యూటీకి రోజు రోజుకీ ఫాలోవర్స్ సైతం పెరిగిపోతున్నారు. ప్రేమమ్ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ సోషల్ మీడియాలో తెగ వైరలయ్యాయి. దీంతో ఈ బ్యూటీ అందం రోజు రోజుకీ పెరుగుతుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అంతేకాదు.. ఈ బ్యూటీకి రోజు రోజుకీ ఫాలోవర్స్ సైతం పెరిగిపోతున్నారు. ప్రేమమ్ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది.ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులను ఫిదా చేసింది. ప్రస్తుతం తెలుగు, తమిళం, మలయాళం భాషలలో నటిస్తుంది. 1922 అక్టోబర్ 1న కేరళలోని కన్నూర్ లోని చెరుపూజాలో జన్మించింది. బెంగళూరులోని క్రైస్ట్ యూనివర్సిటీ నుండి బ్యాచిలర్ ఆఫ్ కామర్స్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులను ఫిదా చేసింది. ప్రస్తుతం తెలుగు, తమిళం, మలయాళం భాషలలో నటిస్తుంది. 1922 అక్టోబర్ 1న కేరళలోని కన్నూర్ లోని చెరుపూజాలో జన్మించింది. బెంగళూరులోని క్రైస్ట్ యూనివర్సిటీ నుండి బ్యాచిలర్ ఆఫ్ కామర్స్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది.ఆ తర్వాత సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. ప్రేమమ్ సినిమాతో తొలిసారిగా వెండితెరకు పరిచయమైన ఈ అమ్మడు.. ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకుంది. ఎక్కువగా తమిళం, మలయాళం భాషలలో నటించింది. ప్రస్తుతం ప్రభాస్, సందీప్ రెడ్డి కాంబోలో రాబోతున్న స్పిరిట్ చిత్రంలోనూ కీలకపాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. ఆ తర్వాత ప్రేమమ్ సినిమాతో తొలిసారిగా వెండితెరకు పరిచయమైన ఈ అమ్మడు.. ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకుంది. ఎక్కువగా తమిళం, మలయాళం భాషలలో నటించింది. ప్రస్తుతం ప్రభాస్, సందీప్ రెడ్డి కాంబోలో రాబోతున్న స్పిరిట్ చిత్రంలోనూ కీలకపాత్ర పోషిస్తున్నట్లు సమాచారం.



# ఒక్క రాత్రిలో జీరోకు వచ్చేశాం

1988లో విజయవాడలో జరిగిన కుల ఘర్షణల సమయంలో.. తమ కుటుంబం అప్పటివరకు సంపాదించిందంతా కోల్పోవడంతో ఒక్క రాత్రిలో జీరోకు వచ్చేశామనీ చెప్పాడు. ఆపై.. విజయవాడలో ఉండలేక.. తమ కుటుంబం చెన్నై చేరిందని, అక్కడి నుంచి తమ కుటుంబం కొత్త ప్రయాణం మొదలైందని వెల్లడించాడు. కింద నుంచి కష్టపడి ఒక స్థాయికి రావడం వేరు.. కానీ, అంత కష్టపడి పైకి వచ్చాక మొత్తం కోల్పోయి మళ్లీ ప్రారంభించడం వేరు అన్నాడు రామ్ పోతినేని. తన తండ్రి జీవితంలో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నారనీ అందుకే ఆయనంటే తనకు చాలా గౌరవమనీ అన్నాడు. ఎంత కోల్పోయామనే దానికి ఆయనే ఉదాహరణ అని చెప్పాడు. విజయవాడలో తన బాల్యంలో కేవలం తన బొమ్మల కోసమే పెద్ద గది ఉండేదని, కానీ మద్రాసు వెళ్లాక.. తమ ఇల్లు మొత్తం కలిపినా.. ఆ బొమ్మల గదిలో సగమైనా లేదని వివరించాడు. అన్ని కష్టాలు ఎదురైనా.. తన తండ్రి ధైర్యంగా ముందుకే సాగారన్నారు. తనకు కొత్త ప్రదేశాలు చూడటం ఇష్టమని.. అందుకే గ్యాప్ దొరికితే ఫోన్ కూడా పక్కన పడేసి.. అలాంటి చోటుకు వెళ్లి కొన్ని రోజులు గడుపుతానని రామ్ చెప్పుకొచ్చాడు. కొత్త ప్రదేశాల్లో.. పరిచయం లేని వ్యక్తులను కలవటం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చుని, అక్కడే మన నిజమైన విలువేంటో మనకు తెలిసి వస్తుందని రామ్ అభిప్రాయపడ్డాడు. కొత్త ప్రదేశాలకు వెళ్లినప్పుడు.. తనను తాను స్టూడెంట్‌ను అని చెప్పుకుని, స్థానికులతో మాట్లాడే ప్రయత్నం చేస్తానని రామ్ తెలిపాడు. 'దేవదాసు' సినిమా విడుదలై హిట్ అయ్యాక.. ఇకపై తీసే ప్రతి సినిమానూ మొదటి సినిమానే అనుకో .. అంటూ చిరంజీవి తనకు ఒక సలహా ఇచ్చారని రామ్ వెల్లడించాడు. 'దేవదాసు' చూడడానికి



వచ్చినప్పుడు రామ్‌చరణ్‌ను పరిచయం చేశారనీ ఆ సమయంలో తనకు కూడా సినీ నేపథ్యం ఉంటే బాగుండేది అనిపించిందని రామ్ ఆ నాటి అనుభవాన్ని వివరించాడు. అయితే.. సినీ నేపథ్యం ఉంటే సక్సెస్ విషయంలో చాలా ఒత్తిడి ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆ తర్వాత తెలిసిందని రామ్ పోతినేని పంచుకున్నాడు.

# బాక్సాఫీస్ కింగ్ కేవలం 7 సినిమాలతో రూ.5300 కోట్లకు పైగా కలెక్షన్స్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రేజ్ గురించి తెలిసిందే. ఆయన హీరో మాత్రమే కాదు.. ఆయనే ఒక పరిశ్రమ. పాన్ ఇండియా బాక్సాఫీస్ కింగ్. ఆయన పేరుతో కొన్ని వేల కోట్ల వ్యాపార లావాదేవీలు జరిగిపోతుంటాయి. తన సినిమా విడుదలైదంటే చాలు మొదటి రోజే రూ.100 కోట్లకు పైగా కలెక్షన్స్ రావాల్సిందే. సినిమాలో కాదు.. నిజ జీవితంలోనూ ప్రభాస్ హీరోనే. ఆయన వ్యక్తిత్వానికి సామాన్యులే కాదు.. సెలబ్రెటీలు సైతం ఫిదా అవుతుంటారు. ఎంత ఎదిగిన ఒదిగి ఉండడం ఆయనకు అలవాటే. పాన్ ఇండియా లెవల్లో ఎన్నో రికార్డ్స్ బ్రేక్ చేసిన స్టార్ హీరో.. అయినా షూటింగ్ సెట్స్ లో చిన్నపిల్లాడే. దక్షిణాది నుంచి ఉత్తరాది వరకు తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ క్రియేట్ చేసుకున్నాడు. ఇటు సౌత్.. అటు నార్త్ ఇండస్ట్రీలో విపరీతమైన క్రేజ్ ఉన్న ఏకైక హీరో. తన కటౌట్ తో కోట్ల కలెక్షన్స్ రాబట్టే హీరో డార్లింగ్. సినీరంగంలో తనదైన ముద్ర వేసిన ప్రభాస్ పుట్టినరోజు నేడు (అక్టోబర్ 23). ఈ సందర్భంగా గత రెండు రోజులుగా సోషల్ మీడియాలో ప్రభాస్ త్రోబ్యాక్ ఫోటోస్, సినిమా అప్డేట్స్ తెగ వైరలవుతున్న సంగతి తెలిసిందే.దివంగత హీరో కృష్ణం రాజు నట వారసుడిగా సినీరంగంలోకి ఈశ్వర్ సినిమాతో అడుగుపెట్టాడు. కానీ ప్రభాస్ కెరీర్ మలుపు తిప్పిన సినిమా వర్షం. ఈ మూవీతో ఒక్కసారిగా ఇండస్ట్రీలో సంచలనం సృష్టించాడు. తెలుగులో బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో అదరగొట్టిన ప్రభాస్.. బాహుబలి సినిమాతో పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద విధ్వంసం సృష్టించాడు. డైరెక్టర్ రాజమౌళి తెరకెక్కించిన ఈ సినిమా ఏ స్థాయిలో విజయం సాధించిందో చెప్పక్కర్లేదు.



Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SAN-GAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794